ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

రోహిత్ సెంచరీ కొట్టినా.. ముంబై కోటలో
## చెన్నైదే విజయం



సోమవారం 15 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 24 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## వరల్డ్ స్మార్ట్ సిటీల జాబితాలో
# హైదరాబాద్..

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్)**
వరల్డ్ స్మార్ట్ సిటీల జాబితాలో తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు స్థానం దక్కింది. దేశంలో ఉన్న ప్రధాన నగరాలు ఢిల్లీ, ముంబై, బెంగళూరు.. తర్వాతి స్థానంలో హైదరాబాద్ నిలిచింది. అయితే, ప్రపంచవ్యాప్తంగా స్మార్ట్ సిటీలపై నిర్వహించిన సర్వేలో నాలుగు భారతీయ స్మార్ట్ సిటీలు జాబితాలో చేరాయి. అందులో దేశ రాజధాని ఢిల్లీ మహానగరం అగ్రస్థానంలో ఉంది.

ప్రపంచవ్యాప్తంగా గత ఏడాదితో పోలిస్తే ఒక స్థానం దిగజారి 106వ స్థానంలో నిలిచింది. రెండో టాప్ ఇండియన్ స్మార్ట్ సిటీ ముంబై. గత ఏడాదితో పోలిస్తే రెండు స్థానాలు ఎగబాకి ప్రపంచ జాబితాలో 107వ స్థానంలో నిలిచింది. భారత్‌లో స్మార్ట్ సిటీల జాబితాలో నాలుగో స్థానంలో ఉన్న హైదరాబాద్




## అందరివాడుఅంబేద్కర్
### సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్)**
అంబేద్కర్ జయంతి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా వీడియోను పంచుకున్నారు.ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా వీడియోను పంచుకున్నారు. 'అందరివాడు అంబేద్కరుడు.. భారతావనిన ఉదయించిన భాస్కరుడు' అని పేర్కొన్నారు. మరో ట్వీట్ చేస్తూ.. 'ఒక వర్గాన్ని ఇంకో వర్గం పైకి ఉసిగొలిపే ధోరణి చాలా ప్రమాదకరం' అని అంబేద్కర్ చెప్పిన వ్యాఖ్యలను గుర్తు చేశారు.

### స్టేషన్ ఘన్‌పూర్‌లో ఉప ఎన్నికకు
## సిద్ధం కావాలి..
మాజీ మంత్రి రాజయ్యకు కేసీఆర్ సూచన



స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక బాధ్యతలు అప్పగించారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ బాధ్యతలను అప్పగించి.. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించాలని సూచించారు. ఎర్రవల్లిలోని నివాసంలో కేసీఆర్‌ను రాజయ్య ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్‌ను గెలిపించాలని రాజయ్యకు కేసీఆర్ సూచించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ బాధ్యతలు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. కడియం శ్రీహరిపై అనర్హత వేటు ఖాయమన్నారు. కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు తప్పదన్నారు. కడియం, దానం, తెల్లం వెంకట్రావుపై అనర్హత వేటు వేసే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఉప ఎన్నికకు సిద్ధంగా ఉండాలని రాజయ్యకు కేసీఆర్ సూచించారు.

మెఘా ఇంజినీరింగ్ కంపెనీపై
## సీబీఐ కేసు




పదేళ్లు రాష్ట్రంలో నియంతృత్వ పాలన
## సాగింది
ఉప ముఖ్యమంత్రి భట్టి



## అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించింది.
ప్రధాని నరేంద్ర మోదీ



## కొన్ని పార్టీల కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలి: కేటీఆర్
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



### తెలంగాణలో పొత్తులపై
# తేల్చేసిన అసదుద్దీన్ ఒవైసీ



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో పొత్తులపై తేల్చేశారు ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ. తెలంగాణలో ఏ పార్టీలతోనూ తమకు ఎలాంటి పొత్తు లేదని హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ వెల్లడించారు. తాము ఒంటరిగానే పోటీ చేస్తున్నామని ఓవైసీ తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలతో దేశానికి ఒరిగేదేమీ లేదన్నారు.కేంద్రంలో బీజేపీ తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టం రాజ్యాంగానికి విరుద్ధమని అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. పౌరసత్వ సవరణ చట్టం సమానత్వ హక్కుకు విరుద్ధమని, ఈ చట్టాన్ని తాను ఇప్పటికీ వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఉత్తర్?ప్రదేశ్?లోని పీడీఎం కూటమి ఏర్పాటు చేశామని, తమ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.
హైదరాబాద్‌నియోజకవర్గంలోని బోగస్‌ఓట్లు ఉన్నాయన్న బీజేపీ అభ్యర్థి మాధవీలత ఆరోపణల గురించి ప్రశ్నించగా... వారు ఎన్నికల సంఘాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అసదుద్దీన్ ఓవైసీ ఆరోపించారు. శనివారం హైదరాబాద్ పాతబస్తీలోని బహదూర్‌పురా నియోజకవర్గంలోని ఎమ్మెల్యే మొహమ్మద్ ముబీన్?కలిసి హాశమాబాద్, ఆల్ జుబైల్ కాలనీతో పాటు పలు ప్రాంతాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఓటర్లతో ముచ్చటించారు. ఎంఐఎం పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అసదుద్దీన్ ఒవైసీ ప్రజలను కోరారు. కాగా, హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ మాధవీలత పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఈసారి హైదరాబాద్ ఎంపీ ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. కాగా, తమిళనాడులో పళనిస్వామి నేతృత్వంలోని ఏఐడీఎంకేకు తాము మద్దతు పలుకుతున్నట్లు అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు.

# కొన్ని పార్టీల కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలి: కేటీఆర్

హైదరాబాద్: రాజ్యాంగం ప్రమాదంలో పడకూడదంటే కొన్ని పార్టీల కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజలంతా అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల కోసం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆ మహనీయుని ఆశయాల దిశగా అందరం ముందుకు సాగుదామన్నారు. తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతకు కేసీఆర్ ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. అంబేద్కర్ బోధించు, సమీకరించు, పోరాడు అనే స్ఫూర్తితోనే లక్షలాది మందిని సమీకరిస్తూ 14 ఏండ్లపాటు తెలంగాణ పోరాటాన్ని కేసీఆర్ నాయకత్వంలో కొనసాగించామని, ప్రజా పోరాటంతోనే రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆశీర్వాదంతో, అంబేద్కర్ ఆశయాల ఆలోచనల మేరకు పదేండ్లు తమ ప్రభుత్వం పనిచేసిందని చెప్పారు.

విద్యతోనే వికాసం వస్తుందని, వికాసంతోనే ప్రగతి వస్తుందని, ప్రగతి తోనే సమానత్వం వస్తుందన్న అంబేద్కర్ ఆలోచనతో 1022 గురుకులాలు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. వాటినుంచి బయటకు వచ్చిన లక్షల మంది భవిష్యత్ తెలంగాణ పౌరులు నేడు అనేక ఉన్నత విద్యాసంస్థల్లో చదువుతున్నారని వెల్లడించారు. వీరంతా జీవితంలో పైకి వచ్చినప్పుడు సమాజంలో అసమానతలు తొలగిపోతాయన్నారు. గురుకులాల్లో చదువుకున్న పిల్లలు అంబేద్కర్ ఆశయాలను నెరవేరుస్తారని చెప్పారు.

ప్రపంచంలోనే అతిపెద్దదైన 125 అడుగుల బాబాసాహెబ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయనను గౌరవించుకున్నామని తెలిపారు. తాము ఏర్పాటు చేసింది విగ్రహం కాదు విప్లవం అని కేసీఆర్ ఆనాడే చెప్పారన్నారు. సచివాలయానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టిన ఘనత కేసీఆర్‌కే సాధ్యమైందని తెలిపారు. అంబేద్కర్ కేవలం ఒక్క జాతికి సంబంధించిన వ్యక్తి కాదని, ఆయన అందరి మనిషని చెప్పారు. ఆరోజు మహాత్మ గాంధీతో పోల్చి చూడదగిన గొప్ప నాయకుడన్నారు. బడుగు బలహీన వర్గాలు, దళిత గిరిజన వర్గాల కోసం ఏ కార్యక్రమం చేసినా.. అవన్నీ అంబేద్కర్ ఆలోచన నుంచి వచ్చినవేనని పేర్కొన్నారు. వందకుపైగా దేశాల్లో అంబేద్కర్‌ను గుర్తుచేసుకుంటారని చెప్పారు.

సమాజంలో సమానత్వం రావాలంటే రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగించాల్సిన అవసరం ఉన్నదని వెల్లడించారు. రాజ్యాంగం ప్రమాదంలో పడకూడదంటే కొన్ని పార్టీల కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ప్రజలంతా అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల కోసం కలిసి పని చేయాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. ఆ దిశగా అందరం కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.

## పదేళ్లు రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగింది

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేవెళ్ల సభ వేదికగా మాట్లాడుతు మాటలన్ని పచ్చి అబద్ధాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఇవాళ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజలు ఆత్మగౌరవంతో తలెత్తుకుని జీవించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన అందిస్తుందని అన్నారు. తాము గొప్పగా ఇందిరమ్మ పాలనను అందిస్తుంటే.. బీఆర్ఎస్ విమర్శిస్తోందని మండిపడ్డారు.
యాద్రాద్రి, భద్రాద్రి పవర్ ప్రాజెక్టులను టెండర్లు పిలవకుండా తనకు నచ్చిన వారికి ..కమీషన్లు ఇచ్చిన వారికి కట్టబెట్టారని భట్టి విక్రమార్క ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్ విద్యుత్ రంగాన్ని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని 7లక్షల కోట్ల అప్పుల పాలు చేశారంటూ ఘాటు విమర్శలు చేశారు. ఎకరం భూమికి కూడా నీళ్లు ఇవ్వని కాళేశ్వరానికి ఏడాదికి పదివేల కోట్ల విద్యుత్ బిల్లులు కట్టేలా చేశారని ఆరోపించారు. పదేళ్ల పాటు రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగించారని ధ్వజమెత్తారు. భావప్రకటన స్వేచ్ఛ లేకుండా కేసీఆర్ పాలించారని మండిపడ్డారు.

## అంబేడ్కర్‌ను కాంగ్రెస్ అవమానించింది.

హోషంగాబాద్: పేదరికాన్ని ఒక్క చిటికలో నిర్మూలిస్తామన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ మండిపడ్డారు. చిటికతో పేదరికం నిర్మూలిస్తామంటున్నారంటే ఆయన రాజ మాంత్రికుడేనని ఎగతాళి చేశారు. దేశ ప్రజలు ఆయన్ని సీరియస్‌గా తీసుకోవట్లేదని అన్నారు. కాగా గత వారం రాజస్థాన్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే ఒకే ఒక దెబ్బతో దేశంలో పేదరికాన్ని లేకుండా చేస్తామన్నారు.
దారిద్ర్య రేఖకు దిగువన ఉంటే మీ ఖాతాల్లోకి లక్ష రూపాయలు వచ్చి పడతాయి. డబ్బులు వస్తూనే ఉంటాయి మీ ఖాతాల్లోకి. ఒకే ఒక్క దెబ్బకు పేదరికం లేకుండా పోవాలి'అని రాహుల్ ప్రజలకు హామీ ఇచ్చారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద కుంటుంబాల్లోని మహిళలకు ఒక్కొక్కరికి ఖాతాల్లో లక్ష రూపాయల చొప్పున జమ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. మధ్యప్రదేశ్‌లోని హోషంగాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలోని పిపారియా పట్టణంలో జరిగిన ర్యాలీలో మోదీ ఆదివారం ప్రసంగించారు. రాహుల్ ఇచ్చిన హామీపై మోదీ మాట్లాడుతూ.. "రాజ మాంత్రికుడు ఇన్ని సంవత్సరాలు ఎక్కడికి పోయారు? ఆయన అమమ్మ(మాజీ ప్రధాని ఇందిరా గాంధీ) 50 ఏళ్ల క్రితం గరీబీ హఠావో నినాదం ఇచ్చారు.మనువడు ఒక్క దెబ్బతో పేదరికాన్ని తొలిగిస్తానని అంటున్నారు. 2014కి ముందు రిమోట్ కంట్రోల్‌తో ప్రభుత్వాన్ని నడిపించారు. ఇప్పుడు ఇన్‌స్టంట్‌గా మంత్రం దొరికింది. ఇలాంటి ప్రకటనలు చేసి కాంగ్రెస్ నేతలు నవ్వులపావుతన్నారు. ఇది పేదల జోక్. ఇండియా కూటమిలోని సీపీఎం తన మేనిఫెస్టోలో అణు నిరాయుధీకరణకు పిలుపునిచ్చింది.బలపడలేని పార్టీ దేశాన్ని బలపరచగలదా. దేశాన్ని రక్షించుకోవడానికి అణ్వాయుధాలు ఉండాలి. లేకపోతే రక్షించలేరు"అని మోదీ అన్నారు. అంబేడ్కర్‌ని కాంగ్రెస్ ఎప్పుడూ అవమానించేదని.. కానీ.. బీజేపీ ఆయన్ని గౌరవించిందన్నారు. బాబాసాహెబ్ రచించిన రాజ్యాంగం వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానన్నారు.ఇండియా కూటమి మేనిఫెస్టోలోని ప్రతీ హామీ దేశాన్ని దివాలా తీయిస్తుందని హెచ్చరించారు. ఆదివాసీల (గిరిజనుల) సమస్యలను కాంగ్రెస్ ఎన్నడూ పట్టించుకోలేదని.. బీజేపీ ప్రభుత్వం వారి సమస్యలు తీర్చిందన్నారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం కారణంగా, ఒక గిరిజన మహిళ భారత రాష్ట్రపతి అయ్యారని, దేశ అత్యున్నత రాజ్యాంగ పదవికి ద్రౌపది ముర్ము ఎన్నికైన విషయాన్ని ప్రస్తావిస్తూ ప్రధాని అన్నారు. "ఫిర్ ఏక్ బార్, మోదీ సర్కార్" నినాదం దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోందని.. రాబోయే ఎన్నికల్లో ఇండియా కూటమికి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

జనగామ జిల్లా /రఘునాథపల్లి/ (అక్షరం న్యూస్ )ఏప్రిల్ 14 :
రఘునాథపల్లి మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ చైర్మన్ కడారి చిన్న నాగేష్ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరగాయి, సందర్భంగా పలువురు నాయకులు పూలమాలవేసి వేసి మాట్లాడారు కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ , పిఎసిఎస్ చైర్మన్ గంగిడి నరసింహారెడ్డి, చీమలపాటి రవీందర్ జి, జడ్పిటిసి బొల్లం అజయ్, రఘునాథపల్లి ఎంపీటీసీ ఉషా రవికురుమ , గాదె మహేందర్ రెడ్డి, ఐఎన్ టి సి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం ఐలేష్ , రాపోలు రామ్మూర్తి, హర్యానాయక్, ఇబ్రహీం పాషా , గుగులోతు కొమురెల్లి , అయితే జయరాములు ,తుమ్మ విజయ మేరీ జ్యోతి రెడ్డి, పోరెడ్డి లక్ష్మి ప్రభాకర్ , రంగురాజు, మినుముల వెంకట్ రెడ్డి, కావటి భాస్కర్ , బిర్రు మధు , తాటికొండ వెంకటేష్ యాదవ్ ,ఎడ్ల భాస్కర్ ,మహమ్మద్ భాస్మియా , యాద రాములు, జేరిపోతుల మహేందర్ , ఆరూరి శీను, కొలిపాక మల్లేష్ , ఈశ్వరయ్య, కడారి మహేందర్, కడారి కుమార్, కన్నారపు వెంకటస్వామి, సింగిరెడ్డి ఎల్లారెడ్డి , సాగ వెంకట్ నర్సు, వల్లాల అశోక్ , కిషన్, శాతవాసి నరేష్, పేర్ని లెనిన్ , కడారి శ్రీకాంత్, అఖిల్, కొత్తపెల్లి మధు, ముగ్గు జాలయ్య , కాదునూరి శశి కుమార్ , కాంగ్రెస్ కార్యకర్తలు , అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు



## దమ్ము, ధైర్యం ఉంటే ఎమ్మెల్యే పదవికి కడియం రాజీనామా చెయాలి

### జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి



జనగామ జిల్లా/రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) ఏప్రిల్ 14:గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసిన కడియం శ్రీహరిని కార్యకర్తలు గెలిపిస్తే, బిఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ లో చేరిన కడియం శ్రీహరికి దమ్ము, ధైర్యం ఉంటే ఎమ్మెల్యేపదవికి రాజీనామా చేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సవాల్ విసిరారు. ఆదివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కడియం శ్రీహరి బిఆర్ఎస్ పార్టీలో చేరి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతో ఎన్నో ఉన్నత పదవులు అనుభవించి నేడు ప్రభుత్వం మారగానే కేవలం అధికారం, పదవి కాంక్షతో ముఖ్యమంత్రి కెసిఆర్ కు వెన్నుపోటు పొడిచి, నమ్ముకున్న కార్యకర్తలను మోసం చేసారని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కడియంకు తగిన గుణపాఠం చెప్పాలని అయన కోరారు. కడియం శ్రీహరి అహంకారంతోనే పదేళ్లలో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం అభివృద్ధిని అడ్డుకున్నారని అని ఆరోపించారు.స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ప్రజలు కడియం తీరును అసహ్యించు కుంటున్నారని మండిపడ్డారు.ఈ మధ్య నియోజకవర్గంలో కొంత మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులకు పదవి ఆశ చూపుతూ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్న కడియం ఒక దుర్మార్గుడు అంటూ ఘాటు విమర్శలు చేసారు.కడియం శ్రీహరి ఎందుకు పార్టీ మారాడు అనేది ప్రజలు గమనించి నిలదీయానని పిలుపునిచ్చారు.స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలోని 149 గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలు బలంగా ఉన్నారని అన్నారు. కొంతమంది నాయకులు బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్లో చేరినంత మాత్రాన పార్టీకి నష్టం ఏం లేదని అయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడవద్దని అనునిత్యం కార్యకర్తలకు తాను అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. త్వరలో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు రావడం ఖాయం అని జోష్యం చెప్పారు. బిఆర్ఎస్ పార్టీకి అందరం కలిసికట్టుగా ఉండి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగిరవేసి కడియం కు తగిన గుణపాఠం చెప్పాలని అయన అన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు కందుకూరి ప్రభాకర్, జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మూసిపట్ల విజయ్, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ మహిళా ఇన్చార్జ్ మడ్లపల్లి సునీత, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యురాలు దోనికెలా రమాదేవి, మాజీ మార్కెట్ డైరెక్టర్ శాగ నాగరాజు, శివరాత్రి రాజు, బొంగు ఐలయ్య, గైని శ్రీనివాస్, శాగ సురేష్ గూడ కిరణ్,కుర్ర కమలాకర్ గౌడ్, చీమలపాటి రామారావు, దుబ్బాక అన్వేష్, మహమ్మద్ రహీం, కోళ్ల కిరణ్, చంద్రారెడ్డి, శ్రీనివాస్,నరేష్, దిలీప్,మహేందర్,సతీష్,రవి తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఐ జి డి ఎస్ యు అద్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి.



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 14 ( అక్షరం న్యూస్)
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం (ఏ ఐ జి డి ఎస్ యు) అద్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు వనపర్తి పోస్టల్ డివిజన్ పరిధిలోని కల్వకుర్తి పోస్టాఫీసు అవరణంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు హరినాథ్ రావు. రవీందర్. అద్వర్యంలో సంఘం సభ్యులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు ఈసందర్భంగా పలువురు యూనియన్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేనివిధంగా భారత రాజ్యాంగ రూపకల్పన చేసిన గొప్ప మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు భారత దేశంలో ప్రతి పౌరుడు స్వేచ్ఛ సౌభ్రాతృత్వం సమానత్వం తో సహజీవనం చేస్తున్నారని అన్నారు.ఈ సందర్బంగా యూనియన్ అద్వర్యంలో కేక్ కట్ చేశారు మిఠాయి పంచుకున్నారు అనంతరం యూనియన్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో యూనియన్ సర్కిల్ ఉపాధ్యక్షుడు జి.శంకరయ్య వనపర్తి డివిజన్ గౌరవ అధ్యక్షుడు రాజేష్ కుమార్ రెడ్డి కార్యవర్గ సభ్యులు పుష్పగిరి. లక్ష్మీకాంత్ . జంగయ్య కృష్ణ నాయక్ విష్ణు మూర్తి మసూద్ రవీంద్రనాథ్ .
నిరంజన్. సురేష్ .విక్రమ్ రెడ్డి.రాఘవేందర్ రెడ్డి బాలాజీ .రాములు . పరమేశ్వర్. రాజు .రామయ్య జ్యోతి .భాగ్యలక్ష్మి .మౌనిక . తదితరులు పాల్గొన్నారు .

## ప్రపంచానికి దిక్సూచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.

**భవిష్యత్ తరాలకు ఆదర్శం భారత రాజ్యాంగం.**
**ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కే దామోదర్ రెడ్డి.**
**కాంగ్రెస్ ఎం పి అభ్యర్థి డాక్టర్ మల్లు రవి .**

నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి/ఏప్రిల్ 14(అక్షరం న్యూస్)

ప్రపంచానికి దిక్సూచి భవిష్యత్ తరాలకు స్ఫూర్తి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల డాక్టర్ రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కే దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి లు అన్నారు. ఆదివారం అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఆశయాలను పాటించి అనగారిన వర్గాల అభివృద్ధికి దేశ ఉన్నతికి పాటుపడాలని సూచించారు.అదేవిధంగా మండల కేంద్రంలో మరియు మండలంలోని అన్ని గ్రామాల్లో జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుమిత్ర, ఎంపీపీ కొమ్ము మధు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు అంబేద్కర్ సంఘం కమిటీ సభ్యులు యువకులు మహిళా సంఘాల సభ్యులు వివిధ పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.
ఫోటో రైట్ అప్1 అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, నాయకులు
2 సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ కే రాజేష్ రెడ్డి



### రోహిత్ సెంచరీ కొట్టినా.. ముంబై కోటలో

## చెన్నైదే విజయం

: వాంఖడేలో వరుస విజయాలతో ప్రత్యర్థులకు వణుకు పుట్టించిన ముంబై ఇండియన్స్ ఈసారి తలొంచింది. డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్( బౌలర్ల ధాటికి ముంబై చేతులెత్తేసింది. భారీ ఛేదనలో టాప్ గన్స్ పెవిలియన్‌కు క్యూ కట్టినా.. 186 పరుగులకే పరిమితమైంది.

ఓవైపు వికెట్లు పడుతున్నా తిలక్ వర్మ(31) సాయంతో రోహిత్ శర్మ(105 నాటౌట్) ఒంటరి పోరాటం చేసినా ఫలితం లేకపోయింది. కీలక వికెట్లు తీసిన మథీశ పథిరన( సూపర్ స్పెల్‌తో సీఎస్కేకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. దాంతో, గైక్వాడ్ బృందం నాలుగో విజయం సాధించగా.. ముంబై నాలుగో ఓటమి మూటగట్టుకుంది.

## వరల్డ్ స్మార్ట్ సిటీల జాబితాలో హైదరాబాద్..

గత ఏడాదితో పోలిస్తే 5 స్థానాలు ఎగబాకి ప్రపంచ వ్యాప్తంగా 111వ స్థానంలో నిలిచింది. ఈ ఏడాది మొత్తం 142 నగరాలు ఈ జాబితాలో ఉన్నాయి.

ప్రపంచాన్ని ఆకట్టుకునే సుందరమైన ప్రదేశాలు, ప్రజలకు మెరుగైన జీవన సదుపాయాలను అందిస్తున్న నగరాలను స్మార్ట్ సీటీలుగా గుర్తిస్తారు. విద్య, వైద్యం, ఉపాధి ఇలా అన్ని రంగాల్లో సత్తా చాటుతూ పేరు తెచ్చుకున్న నగరాలకు అంతర్జాతీయ పెట్టుబడులు, బహుళజాతి సంస్థల పెట్టుబడులు విరివిగా వచ్చే అవకాశాలు ఉంటాయి. ఈ అంశంపై తాజాగా సింగపూర్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ డిజైన్ (ఎస్‌యూటీడీ) సహకారంతో ఇంటర్నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఫర్ మేనేజ్ మెంట్ డెవలప్ మెంట్ (ఐఐఎండీ) ప్రపంచంలోని స్మార్ట్ సిటీల జాబితాను ఐఎండీ స్మార్ట్ సిటీ ఇండెక్స్‌ను విడుదల చేసింది.

ప్రపంచంలోని స్మార్ట్ సిటీలను నిర్ణయించడానికి అధ్యయనం ఐదు ప్రధాన అంశాలను తీసుకొని ప్రకటించింది. వీటి ఎంపికలో మౌలిక సదుపాయాలు, డిజిటల్ సేవలు లాంటివాటిని పరిగణనలోకి తీసుకుంది. ఆరోగ్యం, భద్రత, కార్యకలాపాలు, విద్యా వ్యవస్థ, వైద్యం, ప్రభుత్వ పాలన ఏవిధంగా ఉందంటూ బేరీజు వేస్తూ స్మార్ట్ సిటీలను ప్రకటించింది. ఈ ఏడాది కూడా స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్ అగ్రస్థానంలో నిలిచింది. 2019 నుంచి ఈ నగరం అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఆస్ట్రేలియాలోని కాన్ బెర్రా, సింగపూర్ మినహా ప్రపంచంలోని టాప్ టెన్ స్మార్ట్ సిటీలన్నీ యూరప్‌లోనే ఉన్నాయి.

టాప్ స్మార్ట్ సిటీల జాబితా..

స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్
నార్వేకు చెందిన ఓస్లో
ఆస్ట్రేలియాకు చెందిన కాన్‌బెర్రా
స్విట్జర్లాండ్‌లోని జెనీవా
డెన్మార్క్ లోని కోపెన్ హాగన్
స్విట్జర్లాండ్ కు చెందిన లాసానే
యునైటెడ్ కింగ్ డమ్ లోని లండన్
ఫిన్లాండ్కు చెందిన హెల్సింకి
యూఏఈలోని అబుదాబి

### మెఘా ఇంజినీరింగ్ కంపెనీపై

## సీబీఐ కేసు

ప్రముఖ నిర్మాణ సంస్థ మెఘా ఇంజినీరింగ్ కంపెనీపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ కేసు నమోదు చేసింది. జగదల్పూర్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ పనులకు సంబంధించి మెఘా ఇంజినీరింగ్ కు చెందిన రూ. 174 కోట్ల బిల్లులను క్లియర్ చేయడంలో సుమారు రూ. 78 లక్షల లంచం తీసుకున్నందుకు ఎన్ఐఎస్పీ, ఎన్ఎండీసీకి చెందిన ఎనిమిది మంది అధికారులు, మెకాన్ కు చెందిన ఇద్దరు అధికారుల పేర్లను కూడా సీబీఐ ఎఫ్ఐఆర్ లో చేర్చింది.

ఎఫ్ఐఆర్ ప్రకారం.. ఇంటిగ్రేటెడ్ లోని ఇంటెక్ వెల్, పంప్ హౌస్, క్రాస్ కంట్రీ పైప్ లైన్ పనులకు సంబంధించిన రూ. 315 కోట్ల ప్రాజెక్టులో లంచం తీసుకున్నట్లు ఆరోపణలపై సీబీఐ ఆగస్టు 10, 2023న ప్రాథమిక విచారణ జరిపింది. ప్రాథమిక విచారణలో తేలిన వివరాల ఆధారంగా అవినీతి ఆరోపణలపై సాధారణ కేసు నమోదు చేయాలని మార్చి 18న సిఫార్సు చేసింది.

ఈ కేసులో రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రశాంత్ దాష్, డైరెక్టర్ ప్రొడక్షన్ డీకే మొహంతి, డీజీఎం పీకే భుయాన్, డీఎం నరేష్ బాబు, సీనియర్ మేనేజర్ సుబ్రో బెనర్జీ, రిటైర్డ్ సీజీఎం(ఫైనాన్స్) ఎల్ కృష్ణమెహన్, 73.85 లక్షల లంచం తీసుకున్న కే రాజశేఖర్, సోమనాథ్ ఘోష్(మేనేజర్ ఫైనాన్స్) పేర్లను చేర్చింది.

సుభాష్ నుంచి 73 ఇన్వాయిస్ లకు వ్యతిరేకంగా ఎన్ఎండీసీ లిమిటెడ్ కు రూ. 174.41 కోట్లను మెఘా ఇంజినీరింగ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ చెల్లించినందుకు రూ. 5.01 లక్షల లంచం తీసుకున్నారని ఆరోపణలున్న మెకాన్ లిమిటెడ్ కు చెందిన ఇద్దరు అధికారులను ఏజీఎం కాంట్రాక్టులు సంజీవ్ సహాయ్, డీజీఎం కాంట్రాక్టులు కే ఇల్లవర్సు పేర్లను ఎఫ్ఐఆర్ లో పొందుపర్చారు. ఈ కేసులో ఎంఈఐఎల్ జనరల్ మేనేజర్ చంద్ర సంగ్రాస్, మెగా ఇంజినీరింగ్ లను కూడా నిందితులుగా చేర్చారు.

ఇది ఇలావుండగా, మార్చి 21న ఎన్నికల సంఘం విడుదల చేసిన డేటా ప్రకారం.. మెఘా ఇంజినీరింగ్ ఎలక్టోరల్ బాండ్ల కొనుగోలుదారుగా రెండవస్థానంలో నిలిచింది. అత్యధికంగా దాదాపు రూ. 586 కోట్లను బీజేపీకి విరాళంగా ఇచ్చింది. ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీకి రూ. 195 కోట్లు, డీఎంకేకు రూ. 85 కోట్లు, వైయస్సార్సీపీకి రూ. 37 కోట్లు, టీడీపీకి దాదాపు రూ. 25 కోట్లు, కాంగ్రెస్ పార్టీకి రూ. 17 కోట్లు, జేడీఎస్, జనసేన, జేడీయూలకు రూ. 5 నుంచి రూ. 10 కోట్లు విరాళంగా ఇచ్చింది.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి ఏప్రిల్ 14 అక్షరం ప్రతినిధి గచ్చిబౌలి డివిజన్ బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్,1891 ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా అంబేద్కర్ విశేష శ్రమ వహించి రాజ్యాంగం రచించటం ఆయన జీవితంలో ప్రముఖమైన ఘట్టం. డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు అని అన్నారు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి అన్నారు.1990లో భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను మరణాంతరం ప్రకటించింది అని అన్నారు. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు అని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మారకార్థం తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నిర్మించిన సచివాలయ భవనానికి 2022 సెప్టెంబరు 15న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం అని పేరు పెట్టబడింది,
తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ట్యాంక్‌బండ్ సమీపంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా డా. బి.ఆర్. అంబేద్కర్ స్మృతివనంలో నిర్మించిన 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని 2023 ఏప్రిల్ 14న ఆంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆవిష్కరించారని అన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకం : మాజీ ఎమ్మెల్యే పెద్ది



**వరంగల్ జిల్లా /నర్సంపేట డివిజన్ /ఏప్రిల్ 14 అక్షరం న్యూస్**

ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజ్యాంగ రూపశిల్పి, లిడా??.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నర్సంపేట పట్టణంలోని వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..- నర్సంపేట నియోజకవర్గంలో డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం ఇంత గొప్పగా జరుపుకుంటున్న సందర్భంగా మీ అందరికి నా శుభాకాంక్షలు..- వారు వేసిన అడుగుల్లోనే, వారు ఇచ్చిన రాజ్యాంగ పరిధిలో దేశ మానవాళి నడుస్తుంది. వారి ద్వారా ప్రపంచంలోని అన్ని దేశాలలో ఒక్క భారతదేశం అభివృద్ధి పథంలో పరిగెడుతుంది.- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జీవితం నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకం..- వారు చూపిన బాటలోనే కేసిర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు.. ఇది ముమ్మాటికీ నిజం.- తెలంగాణ రాష్ట్రం వచ్చింది కాబట్టే, నర్సంపేట లాంటి మారుమూల ప్రాంతంలో చరిత్రలో ఎక్కడలేని, ఎవ్వరూ ఊహించలేని ప్రభుత్వ మెడికల్ కళాశాల రావడం నిజంగా వారి స్ఫూర్తిధాయకం..- భారతదేశంలోనే అంబేద్కర్ ని గౌరవించిన ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వం..- గతంలోనే నర్సంపేట పట్టణాభివృద్ధిలో భాగంగా జంక్షన్ల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయించినాము.- కమిటీ నిర్ణయం మేరకు అంబేద్కర్ జంక్షన్ లో పాత విగ్రహం స్థానంలో '10 అడుగుల నూతన కాంస్య విగ్రహ" నిర్మాణం కోసం ఆనాడే నిధులను కేటాయించడం జరిగింది. కాబట్టి ఇప్పుడున్న ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కమిటీ భాద్యులు విగ్రహ నిర్మాణం కోసం కృషి చేయాలని, రాబోయే జయంతి వరకు అంబేద్కర్ లికాంస్య విగ్రహాన్నిలి అందుబాటులోకి తీసుకురావాలని ప్రత్యేకంగా కోరుతున్నాను...

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని-కిషన్, వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్, క్లస్టర్ భాద్యులు: నల్లా మనోహర్ రెడ్డి, రాయిడి రవీందర్ రెడ్డి, లెక్కల విద్యాసాగర్ రెడ్డి, మండల శ్రీను, గోనె యువరాజు, బండి ప్రవీణ్, కౌన్సిలర్లు, పట్టణ యూత్ అధ్యక్షులు, ఎస్సి సెల్ అధ్యక్షులు, సభ్యులు, దళిత సంఘాల నాయకులు, గ్రంథాలయ డైరెక్టర్లు, పార్టీ ముఖ్య నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి

**-మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**

**-మున్సిపల్ కార్యాలయంలో డాకర్ అంబేద్కర్ జయంతి వేడుకలు**



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 14 అక్షరం న్యూస్**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా జీవితంలో ఒక మహోన్నత నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని తెలిపారు భారతీయుల గుండెల్లో చిరస్మరణీయుడనీ ఆయన భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడిచి ఉన్నత ఆశయాల నెరవేర్పు కై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు అన్నారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు అన్ని వర్గాల వారి కోసం రచించిన రాజ్యాంగాన్ని గౌరవప్రదంగా పాటిస్తూ దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు అదేవిధంగా ప్రతి ఒక్కరికి హక్కులు ఇవ్వడం జరిగిందని బాధ్యతలు అప్పగించడం జరిగిందని వారు ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మేనేజర్ శివప్రసాద్ గారు ఏఈ సతీష్ గారు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 14 అక్షరం న్యూస్**

అఖిల భారత అగ్నిమాపక వారోత్సవాల వాల్ పోస్టర్, పాంప్లెట్స్, స్టికర్స్ లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.అగ్నిమాపక అఖిలభారత వారోత్సవాలు ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ వారోత్సవాలలో ప్రతి రోజు ఒక ప్రజా సంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో మాక్ డ్రిల్ ఏర్పాటు చేసి, అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పిస్తారని, ప్రజలను అప్రమత్తం చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు.ఏప్రిల్ 15న జిల్లాలోని రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, ప్రజా సంచార ప్రదేశాలు, ఏప్రిల్ 16న అపార్ట్మెంట్స్ నందు, ఏప్రిల్ 17న ఆసుపత్రులు, ఏప్రిల్ 18న పెట్రోల్ బంక్స్, గ్యాస్ సిలిండర్ గోదాములు, ఏప్రిల్ 19న వాణిజ్య ప్రదేశాలు మల్టీప్లెక్స్, సినిమా థియేటర్స్, విద్యాసంస్థలు, ఫంక్షన్ హాల్స్ లలో అగ్ని ప్రమాద నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమాలు, ఏప్రిల్ 20న ఫైర్ స్టేషన్ లో సెమినార్ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు లిపెద్దపెల్లి అగ్నిమాపక కార్యాలయంలోలి 1944వ సంవత్సరంలో ఏప్రిల్ 14న ముంబైలో ఒక భారీ నౌకకు అగ్నిప్రమాదం సంభవించి, అగ్ని ప్రమాదం నివారించే సమయంలో 66 మంది అగ్నిమాపక సిబ్బంది మరణించారని వారి యొక్క ఆత్మకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటిస్తూ అగ్నిమాపక జెండా సగం వరకు ఎగరవేసి, 2 నిమిషాల పాటు మౌనం పాటిస్తూ వారికి జోహార్లు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్, లీడింగ్ ఫైర్ మ్యాన్ ఎం.డి. సిరాజుద్దీన్, డ్రైవర్ ఆపరేటర్ పి.చంద్రయ్య, అగ్నిమాపక సిబ్బంది కే. శ్రీనివాస్, పి.నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి 133వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**జ్యోతి నగర్ ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మరియు అంబేద్కర్ భవన నిర్మాణ సంఘం కమిటీ సంయుక్తంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలనుస్థానిక మున్సిపల్ ఆఫీస్ "టీ జంక్షన్" అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచంద్ర హాజరయ్యారు. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరంఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అవార్డు గ్రహీత, దళిత గిరిజన బహుజనుల అభ్యున్నతికై పోరాడిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ని,వారి జయంతి సందర్భంగా స్మరించుకోవడం చాలా గొప్ప విషయమని అన్నారు.అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని,అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగానే ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పూర్తి సహాయ సహకారాలు అందించిందని తెలిపారు.గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రజాస్వామిక తెలంగాణ దిశగా అడుగులు వేస్తున్న తరుణంలో రామగుండం నియోజకవర్గంలోజరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రజలందరూ సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ,అంబేద్కర్ గారి ఆలోచన విధానాలకు మరియు వారి ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేయాలని సూచించారు.గతంలో అంబేద్కర్ భవన నిర్మాణ స్థలం కొరకు సింగరేణి సి%ఀ%ఎండి వద్దకు వెళ్లి మరి ఈ స్థలాన్ని కేటాయించడంలో నేను ముఖ్యపాత్ర పోషించానని గుర్తు చేశారు.రాబోయే రోజుల్లో ఖచ్చితంగా ఈ ప్రాంత దళిత కుటుంబాల ఆకాంక్ష మేరకు అంబేద్కర్ భవన నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో నిర్మించి వినియోగంలోకి తీసుకొస్తామని,అదేవిధంగా జయంతి సందర్భంగా కేక్ కట్ కట్ చేశారుజాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులుగా ఎన్నికైన వడ్డేపల్లి రాంచందర్ కి ఆత్మీయంగా శాలువాతో సన్మానంతో



గౌరవించారు.ఈ జయంతి ఉత్సవాల కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్ మహంకాళి స్వామి బొంతల రాజేష్ గొర్రె రమేష్ కోలిపాక సుజాత కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు,అంబేద్కర్ భవన నిర్మాణ సంఘ కమిటీ సభ్యులతోపాటు అధిక సంఖ్యలో దళిత బహుజనులు పాల్గొన్నారు.

## విశ్వమానవమూర్తి బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు నివాళులర్పించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ - 14 అక్షరం న్యూస్**

విశ్వమానవమూర్తి బాబా సాహెబ్ డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి బస్టాండ్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా, జిల్లా అధికారులు, సిబ్బంది, వివిధ సంఘాల ప్రతినిధులు బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగలైశ్వర్, అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనె యువతకి స్పూర్తిదాయకం



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ ఏప్రిల్ 14 అక్షరం న్యూస్/**

మహనీయుడు డా. బి. ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా నర్సంపేట పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ లో పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నర్సంపేట నియోజవర్గ బిజెపి నాయకులు డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపెల్లి నర్సింహరాములు, జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్. పట్టణ ఇంఛార్జి గుడిపూడి రాధాకృష్ణ.

అనంతరం డా,,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు సముచిత స్థానం ఇవ్వడం కొసం కృషి చేసిన మహనీయుడు డా. బి. ఆర్. అంబేద్కర్ అని అన్నారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ బడుగు బలహీనవర్గాలకు చెందిన రామనాద్ గోవింద్, ద్రౌపతి ముర్ము లాంటి వారిని భారత దేశంలో అత్యుత్తమ స్థానం కల్పించారు అని అన్నారు. అంబేద్కర్ వేసిన బాటలో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నరేంద్ర మోడీ ముందుకు నడుపుతున్నారు. భారతదేశంలో అంబేద్కర్ ని గౌరవించిన ఎకైక పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమే అని చెప్పారు. అలాగే అంబేద్కర్ జీవితం ఒక మార్గదర్శకం అనీ... అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, వివిధ మండల నాయకులు, సీనియర్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, మోర్చల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, శక్తి కేంద్ర ఇంఛార్జులు, బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి

**- కామ్రేడ్ జాజిరెడ్డి వర్ధంతి సభ**

**జ్యోతి నగర్ ఏప్రిల్14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి,కామ్రేడ్ జార్జి రెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో ఆదివారం వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లిసిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఐ కృష్ణ ఈ నరేష్ ఏ వెంకన్న బి అశోక్ చిలుక శంకర్ ఎం దుర్గయ్య, కొంద్ర మొగిలి, బతుకుల రాజన్న, సిహెచ్ అబేద్నెగో, బి కొమరయ్య, కే ఎల్లయ్య, డి బుచ్చమ్మ, ఈ మంగ, తిప్పని రాంకీ, పి రమేష్, పి మొండయ్య, ఐ సాంబయ్య, పయ్యావుల శ్రీకాంత్, మర్రి శ్రావణ్, సోన్నాయిల శివకుమార్, కాంపెల్లి మల్లేశం, శ్రీనివాస్, వెంకటేష్, సంతోష్. లతో పాటు తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక పోరాటాలను ఉధృతం చేయాలి

**డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు**




**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 14(అక్షరం న్యూస్)**

భారత రాజ్యాంగ నిర్మాత తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక పోరాటాలను ఉధృతం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొమ్ము భరత్ బండి లక్ష్మీపతి పిలుపునిచ్చారు.

ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ మూల స్తంభాలైన ప్రజాస్వామ్యం, ఫెడరలిజం, లౌకికవాదం, సామాజిక న్యాయం నేడు పెను ప్రమాదంలో ఉన్నాయని నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం వాటిని కాలరాస్తుందని రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని బహిరంగంగానే ఆ పార్టీ ఎంపీలు ప్రకటిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి రిజర్వేషన్లు నిరుపయోగం చేసింది. దేశంలో ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులపైన మహిళల పైన మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు, దాడులు నిత్య కృత్యంగా జరుగుతున్న పట్టించుకున్న పాపాన కేంద్రం పోలేదన్నారు. బిజెపి ఎంపీలు 400 సీట్లు గెలిస్తే అధికారం చేపట్టిన తర్వాత నేడున్న అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని ఆస్థానంలో మనుస్మృతిని రాజ్యాంగంగా తీసుకొస్తామని ప్రకటిస్తున్నారు. దీన్ని మోడీ ఏ మాత్రం ఖండించడం లేదు. బిజెపి మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ ఏనాడో రాజ్యాంగ వ్యతిరేకంగా మాట్లాడింది రాజ్యాంగ పరిరక్షణ కోసం, దళితుల హక్కుల కాపాడుకోవడం కోసం బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్ల రక్షణ కోసం, రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించకపోతే దేశం పెను ప్రమాదంలోకి నెట్టబడుతుందని రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడమే అంబేద్కర్ అర్పించే నిజమైన నివాళిని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంజి, డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు పుట్టపాక శ్రీనివాస్, సురేష్, బండి శ్రీను, బాలకృష్ణ, శివ శంకర్ గోపి చారి, కొట్రశేఖర్, బాబా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ భారతరత్న అంబేద్కర్134వ జయంతి

**కరీంనగర్/సైదాపూర్,ఎప్రిల్14(అక్షరం న్యూస్):**

మండలంలోని సైదాపూర్,వెన్నంపల్లి,తదితర గ్రామాల్లో డాక్టర్ భారత రత్న అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు.వెన్నంపల్లి అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు మొలుగూరి సంపత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పండ్లు,స్వీట్ల పంపిణీ చేశారు.అనంతరం పలువురు మాట్లాడుతూ..ఆర్థిక పితామహుడు,బడుగు బలహీన వర్గాలకు బాటలు వేసిన మహోన్నతమైన వ్యక్తి జయంతిని జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని,విద్యార్థులు,యువత అంబేద్కర్ ఆలోచనలను ఆచరిస్తూ ముందుకు కొనసాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవధ్యక్షుడు పరకాల రమేష్,ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి,వెన్నంపల్లి పాక్స్ చైర్మన్ బిల్లా వెంకట్ రెడ్డి,వెన్నంపల్లి మాజీ సర్పంచ్ అబ్బిడి పద్మా రవీందర్ రెడ్డి,యూత్ నాయకులు మొలుగూరి హరికృష్ణ,అంబేద్కర్ కమిటీ ప్రధానకార్యదర్శి మరుపాక తిరుపతి,ఉపాధ్యక్షులు మొలుగూరి తిరుపతి,సంగాల తిరుపతి,సంగాల రవికుమార్, కనకం అజయ్,కార్యదర్శులు కనకం శ్రీనివాస్,మొలుగూరి అశోక్,సంగాల వినయ్,మొలుగూరి ప్రభాకర్, మొలుగూరి రాజకుమార్, సంగాల మహేష్,మొలుగూరి వంశీకృష్ణ, మొలుగూరి తరుణ్, వినయ్,రజినీకాంత్ లు, మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కోసం కేటాయించిన స్థలంలో చిత్ర పటానికి పూలమాలలు వేసి నినాదాలు చేసి స్వీట్లు,పండ్లు పంపిణీ చేసి నివాళులర్పించారు.ఇక్కడ మాజీ వార్డు సభ్యుడు బోనగిరి అనిల్ మాజీ,గొల్లపల్లి కనకయ్య,కోడం సురేష్, ఖమ్మం రమేష్,ఎర్రల శ్రీనివాస్,వేముల సురేష్,వేముల కిషోర్, బండారి భరత్,గాదపాక అశోక్, గున్నల కృష్ణమూర్తి, భూపెల్లి జనార్ధన్, రాగుల వెంకటి,దొంత రామస్వామి,వేముల సాయికుమార్,బండారి శరత్, జవాజ్జి అభిషేక్,పొడిశెట్టి అరుణ్,గడ్డం శేఖర్,వంగ రజనీకాంత్,అందె శ్రీనివాసరావు లు ఉన్నారు.





## పెద్ద మునగాలలో అంబేద్కర్ జయంతి



పూలమాలలు వేసిన కాంగ్రెస్ నాయకులు పరికిపల్లి శ్రీను..

ఖమ్మం/వైరా ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)

కొనిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు పరికపల్లి శ్రీను మాట్లాడుతూ దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత సమసమాజ స్వాప్నికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోతు సమసమాజ స్థాపనకు అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శమని ఆ మహనీయుని గురించి ఎంత చెప్పినా తక్కువే అని తెలిపారు. అనంతరం అనారోగ్యం తో బాధ బడుతున్న మల్లగిరి జేసు నీ పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భైరం బాలరాజు, తలారి చందు, తలారి చందు, బైరం సీతా రాములు, ముళ్లగిరి ఆనందరావు, నారాయణ, నాగేష్ పాపయ్య, అశోక్ గురవయ్య, మాల మహానాడు నేతలు అంబేత్కర్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిభా పూలే



ముదిరాజ్ నాయకుల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహాన్ని ఆవిష్కరన

మహాత్మ జ్యోతిభా, సావిత్రిభాయిపూలే విగ్రహ ఆవిష్కరణలో పర్శ హన్మాండ్లు

రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్)

భారతదేశ తొలి సంఘ సంస్కర్త, అణగారిన వర్గాల కోసం విద్యనే ఆయుధంగా చేసుకుని చైతన్యానికి పాటు పడ్డ బడుగు వర్గాల ఆశాజ్యోతి ఆచార్య మహాత్మ జ్యోతిభాపూలే అని ముధిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్శ హన్మాండ్లు అన్నారు.గంభీరావుపేట మండలం కోళ్ళమద్ది గ్రామంలో ముధిరాజ్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శాత్రబోని రవి ఆధ్వర్యంలో ముధిరాజ్ సంఘం నాయకులు మహాత్మ జ్యోతిభా సావిత్రిభాయి పూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ... అణగారిన వర్గాల కోసం అనేక అవమానాలను, దాడులను ఎదుర్కోన్న చరిత్ర మహాత్మ జ్యోతిభా పూలేదన్నారు. మహిళల సంక్షేమం కొరకు తన సతీమణి సావిత్రిభాయి పూలేకు విధ్యనేర్పి,మహిళా పాఠశాలను స్థాపించి మహిళలకు విద్యనేర్పిన మహానుభావుడన్నారు. అంటరాని తనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి జ్యోతిభాపూలే,వి తంతు వివాహాలను ప్రోత్సహించారన్నారు. భారతదేశ చరిత్రలోనే అణగారిన వర్గాలకు విద్యనే ఆయుధంగా చేసుకుని చైతన్యానికి అతని సేవలన గుర్తించి ఆయనకు భారతరత్న భిరుదు ఇచ్చి గౌరవించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో కోళ్ళమద్ది గ్రామ మాజి సర్పంచ్ ఏనుగు కేశవరావు,ముదిరాజ్ సంఘం మండల మరియు గ్రామ అధ్యక్షులు శాత్రబోయిన లక్ష్మణ్. మత్స్యపారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షలు.ముదిరాజ్ కోళ్ళమద్ది ముధిరాజ్ సంఘం మరియు యూత్ సంఘం నాయకులు,ఆయా మండల,గ్రామాల ముధిరాజ్ సంఘం అధ్యక్షులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్



దారేడు మాజీ సర్పంచ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని సీతారాములు

దారేడు గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఏప్రిల్ 14 /అక్షరం న్యూస్ :/

బడుగుల బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అని పేర్కొన్నారు. ఆదివారం అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఖమ్మం రూరల్ దారేడు గ్రామంలోని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం గర్వించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మన్నతమైన వ్యక్తి అంబేడ్కర్ అని కొనియాడారు. దేశవ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలు పేదల దరిచేరుతున్నాయంటే దానికి అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగమే ముఖ్య కారణామన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దొంగల శ్రీకాంత్ బత్తిని ఉపేందర్ చేకూరి ముత్తయ్య బరిగెల సుమన్ తుంగ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవెల్లిలో మాజీ సీఎం ను కలిసిన గూడ కిరణ్



జనగామ జిల్లా / రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 14 :ఎర్రవెల్లి లో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను ఆదివారం రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన జనగామ జిల్లా బి ఆర్ ఎస్ యూత్ నాయకులు గూడ కిరణ్ కలిశారు, ఈ సందర్భంగా గూడ కిరణ్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# దేశంలో అధికారంలోకి రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే ...

### రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



ఖమ్మం/ వైరా ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)

కేంద్రంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ ఇంచార్జ్ రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ ఖమ్మం పార్లమెంటరీ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం ఇన్చార్జి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయం అని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టపడాల నీ కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కులాలను మతాలను రెచ్చగొట్టి రామ మందిరం పేరుతో రెండు సార్లు అధికారం చేపట్టింది

వచ్చే ఎన్నికల్లో బిజెపికి చరమగీతం పాడాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీ పథకాలను ఇప్పటికే ఐదు అమలు చేసింది. కాంగ్రెస్ పార్టీ నేతలు పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చింది.కాంగ్రెస్ పార్టీ నేతలపై ఫోన్ టాపింగ్ సైతం పెట్టి ఇబ్బందులకు గురిచేసిన రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చింది. ఫోన్ టాపింగ్ చేసిన నేతలపై రాబోయే రోజుల్లో చట్టపరంగా చర్యలు ఉంటాయి. వారికి సువ్వలు లెక్కపెట్టే రోజులు దగ్గరపడ్డాయి ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోచుకున్నారు. నీటిని స్టోరేజీ చేయటంలో విఫలమయ్యారు వేసవికాలంలో నీటి

సమస్యను తెరమీదకు తెచ్చి ప్రజల వద్దకు వచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. గత ప్రభుత్వం లో అధికారం చేపట్టిన మంత్రులు సైతం భూ కబ్జాలకు పాల్పడ్డారు వారికి తగిన శాస్తి చూపిస్తాం అని హెచ్చరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో అన్ని పార్లమెంటు స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు కాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గెడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, ఐదు మండలాల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, వడ్డే నారాయణరావు, స్వర్ణ నరేందర్, తలారి చంద్ర ప్రకాష్, మంగీలాల్ నాయక్, వైరా సొసైటీ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, లేళ్ళ వెంకట రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల కృష్ణా ప్రసాద్, పొదిల హరినాథ్, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, రాంపూడి రోశయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ దర్జి చెన్నారావు, బోళ్ళ గంగారావు, పల్లపు కొండలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె రత్నం, మరో మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య, ఐదు మండల కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## ఖమ్మం పార్లమెంట్ సీటును పొంగులేటి ప్రసాద్ రెడ్డికి కేటాయించాలి...

- కామంచికల్ మాజీ సర్పంచ్ పొంగు లేటి వీరాభిమాని యాదాల లింగయ్య హైమావతి





ఖమ్మంజిల్లా / ఖమ్మం రూరల్/ ఏప్రిల్ 14/ అక్షరం న్యూస్ /

ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద రెడ్డికి టికెట్ కేటాయించాలని కామంచికల్ మాజీ సర్పంచ్ యాదాల లింగయ్య హైమావతి దంపతులు కాంగ్రెస్ అధిష్టానాన్ని కి విజ్ఞప్తి చేశారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ కి కీలకంగా వ్యవహరించి తమదైన ముద్ర తో ఖమ్మం జిల్లా లో పది కి తొమ్మిది సీట్లు గెలిపించడం లో కీలక పాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీ కి జోష్ తీసుకు వచ్చిన డేరింగ్ డాషింగ్ డైనమిక్ లీడర్ రెవిన్యూ శాఖపొంగులేటి శ్రీనివాసరెడ్డి వారి సోదరుడికి ఖమ్మం పార్లమెంట్ సీటు కేటాయిస్తే భారీ మెజారిటీతో గెలిచి రాష్ట్రం లో వున్న అన్ని ఎంపీ స్థానాలు కాంగ్రెస్ కైవసం అవుతుందనిఆశభావం వ్యక్తం చేశారు. జిల్లాలో రాష్ట్రం లో పొంగులేటి తిరుగేని అభిమానాన్ని సంపాదించుకున్నారనీ తెలిపారు. ఖచ్చితంగా ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా ప్రసాద రెడ్డి పేరు ఖరారు చేయాలని అధిష్ఠానం ను కోరారు.

## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఏసిపి రెహ్మాన్...



ఖమ్మం/వైరా ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)

వైరా అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను వైరా స్థానిక ఏసిపి రెహమాన్ కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసిపి యం.ఏ రెహమాన్ మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అగ్నిమాపక అధికారులకు సూచించారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 నెంబర్ కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈవారం రోజులు ఫైర్ సిబ్బంది పాఠశాలలో పెట్రోల్ బంకులు షాపింగ్ మాల్స్ పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలు పూరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ మాదరావు, సిబ్బంది పాల్గొన్నారు..

## రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పాత్ర చిరస్మరణీయం ...

జిల్లా కలెక్టర్ వి .పి. గౌతమ్



ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)

మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని, వారు చూపిన మార్గంలో నడవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం డా. బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్, డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాణంలో డా. బి.ఆర్. అంబేద్కర్ కీలక పాత్ర పోషించారన్నారు. చాలా దేశాల్లో రాజ్యాంగం కొత్త తరాలకు కాలం చెల్లినదిగా మారడంతో తిరిగి క్రొత్త రాజ్యాంగ రూపకల్పన చేశారని, మన భారత రాజ్యాంగం నేటికి అనుసరణీయంగా ఉండి, ఒక దిక్సూచి గా ఉందని అన్నారు. రాజ్యాంగం మేరకు క్రొత్త రాష్ట్రాలు, తెలంగాణ ఏర్పాటు జరిగిందన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ గొప్ప మేధావి అని, రాజకీయవేత్త, సామాజికవేత్త, ఆర్థికవేత్త, గొప్ప స్కాలర్ అని కొనియాడారు. ఆయన ఎన్ని పుస్తకాలు రచించారని, విషయ పరిజ్ఞానంలో ఎంతో లోతుకు వెళ్లి, పరిశోధన చేసేవారని, అందరికి అర్థం అయ్యేలా ఆయన రచనలు ఉన్నాయని, మరెవ్వరూ ఇలా లేరని అన్నారు. నాలుగు సంవత్సరాల క్రితం ప్రతి సంవత్సరం డా. బి.ఆర్. అంబేద్కర్ రచించిన ఒక పుస్తకం చదవాలని అనుకున్నానని, దీనిని అమలుచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితమే ఒక సందేశమని ఆయన అన్నారు. చిన్నతనంలో తాను పడ్డ కష్టాలు మరొకరు పడకూడదని, రాజ్యాంగంలో అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని ఆయన అన్నారు. చాలా దేశాల్లో ఇప్పటికి అందరికి ఓటుహక్కు లేదని, రాజ్యాంగం లోనే అందరికి సమానత్వం, అందరికి ఓటుహక్కు కల్పించారని అన్నారు. కుల, మత, ధన, అక్షరాస్యత అని ఎలాంటి బేధాలు లేకుండా అందరికీ ఓటుహక్కు కల్పన ఉందని ఆయన తెలిపారు. రాజ్యాంగం మనకు హక్కులతో పాటు బాధ్యతలు ఇచ్చిందని, రాజ్యాంగం మనకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటిదని, బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న మనం రాజ్యాంగం మేరకు నడుచుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాల భవనాల నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ గౌతమ్...



ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)

ప్రభుత్వ వైద్య కళాశాల శాశ్వత భవనాలు నిర్మాణం కొరకు ప్రతిపాదిత స్థలాన్ని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆదివారం పరిశీలించారు. సుమారు 40 ఎకరాల్లో బల్లెపల్లి, రఘునాథపాలెం గ్రామాల్లో వైద్య కళాశాల నిర్మించనున్న స్థలాన్ని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా, ఆదర్శ కళాశాలగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. నిర్మాణ ప్లాన్ లో కళాశాల భవనాలు, విద్యార్థుల హాస్టల్ భవనాలు, అధ్యాపకుల క్వార్టర్స్ లను పరిశీలించారు. హైవే కు కళాశాల ప్రధాన భవనం పేసింగ్ వుండి, విజుబుల్ గా ఉండాలని ఆయన తెలిపారు. స్థలమంతా కలియతిరిగి, అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, తహశీల్దార్లు సిహెచ్. స్వామి, విల్సన్, అధికారులు తదితరులు ఉన్నారు.

## సమభావన ఎత్తైన విగ్రహాలు నిర్మాణం తో రాదు ..



ఖమ్మం/ వైరా ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)

వైరా:దేశం లో ఎత్తైన విగ్రహాలు నిర్మాణం తో సమబావన రాదని, ప్రభుత్వ ఆధ్వర్యంలో పరిశ్రమలు, వ్యవసాయం నటించినప్పుడు సమన అవకాశాలు వచ్చి సమభావన ఏర్పడుతుంది అని వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత, ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి ప్రేమ్ అన్నారు. కార్పొరేట్ రాజకీయాలు నడుపుతూ సమత భావాన్ని నాశనం చేస్తు ప్రపంచీకరణ , సరళీకరణ,ప్రైవేటీకరణ , విధానాలతో సామాజిక న్యాయం లేకుండా చేస్తున్నారు అని వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత, ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి ప్రేమ్ కుమార్ అన్నారు. ఆదివారం వైరా స్టడీ సర్కిల్, ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. స్టడీ సర్కిల్ వ్యవస్థాపక సభ్యులు పారుపల్లి చంద్రశేఖర్ బాబు అంబెడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత, ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి ప్రేమ్ మాట్లాడుతూ భారత దేశం ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా, లౌకిక దేశం గా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది అని దానికి అంబెడ్కర్ నాయకత్వంలో రూపొందించిన రాజ్యాంగం గొప్పతనం అన్నారు, భారత రాజ్యాంగం లేకపోతే ప్రజలకు హక్కులు లేవు అన్నారు, రాజ్యాంగ రక్షణ ప్రతి వ్యక్తి కర్తవ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, ఎస్ ఎఫ్ ఐ వైరా నియోజకవర్గ అధ్యక్షులు పుప్పాల నాగరాజు, నారికొండ అమరేంద్ర, హైమంత్, యనమద్ది రామకృష్ణ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం గ్రామంలో రక్తదానం శిబిరం విజయవంతం..

- అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో యువత రక్తదానం..
- మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు
- గుడిమెట్ల రజిత.



ఖమ్మం/ వైరా ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)

అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో గన్నవరం గ్రామంలోని యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం వైరా మండలం గన్నవరం గ్రామంలో రక్తదానం శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం గ్రామంలోని యువతీ, యువకులు సామాజిక బాధ్యతతో స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. ఒక మహిళలతో సహా మొత్తం 33 మంది రక్త దానం చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ రక్త దానం ప్రాణ దానంతో సమానమని, తలసేమియా బాధితులకు సమయానికి రక్తం ఎక్కించకపోతే ప్రాణాలు పోతాయని, ఎండాకాలంలో తలసేమియా చిన్నారులు రక్తం లభించక చాలా యిబ్బంది పడుతున్నారని, యువత విరివిగా రక్త దానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ జయంతి రోజున మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన యువతను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కారుమంచి ప్రేమ్, కారుమంచి మనోజ్, మాగంటి సునీల్ , పెయింటర్ ప్రభాకర్, అబ్రహం, శీలం నవ్య, శీలం కృష్ణారెడ్డి, వేమిరెడ్డి సురెందర్, ఎస్.కే మస్తాన్, వెంకట రామాచారి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఖిల్లా పై కాషాయపు జెండా ఎగురవేస్తాం..



మల్లాడి తిరుపతిరెడ్డి

ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్) భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం ఆదివారం తల్లాడలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి ప్రబారి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లాడి తిరుపతిరెడ్డి హాజరై మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఎక్కడ చూసినా భాజాపా వైపు ప్రజలు మొగ్గుచూపుతున్నారని ఏ గ్రామానికి వెళ్లిన యువత రైతులు మహిళలు రైతు కూలీలు భాజపాలో చేరుతున్నారని ఈసారి ఖమ్మం పార్లమెంటును గెలిపించాలని ప్రజల్లో ఎంతో ఉత్సాహంతో చెబుతున్నారని తెలిపారు దేశంలో నరేంద్ర మోడీ పాలన వలె మన తెలంగాణలో కూడా రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి మరుగున పడి ఉన్నటువంటి అయోధ్యలోని రామాలయాన్ని నిర్మించి రామ లీల విగ్రహాన్ని ప్రతిష్టింపజేసి నేటి భారత ప్రజలకు రామలాల దర్శనం కల్పించినటువంటి మహానుభావుడు నరేంద్ర మోడీ అని ప్రజలు కొనియాడతన్నారని తెలిపారు అలాంటి మోడీ రుణం తీర్చుకోవడం కోసం ఈసారి కమలం గుర్తుకి మా ఓటు వేసి ఖమ్మం జిల్లాలో ఎంపీ అభ్యర్థి అయిన శ్రీ తాండ్ర వినోద రావు ని గెలిపిస్తామని ప్రజలు చెబుతున్నారని చెప్పారు. అట్లాగే దేశవ్యాప్తంగా భాజాపాకు 400 సీట్లలో ఖమ్మం సీటు కూడా ఉంటుందని తెలిపారు. అందుకని ఎన్నికల వరకు కార్యకర్తలు అకుంఠిత దీక్షతో గ్రామ గ్రామాన నరేంద్ర మోడీ ప్రవేశపెట్టినటువంటి పథకాలను ప్రతి ఇంటికి చేర్చాలని ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని గెలుపు మన ముందు ఉన్నదని ఆ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, తల్లాడ మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు, ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు, కార్యదర్శి రాయల రమేష్, ఉపాధ్యక్షురాలు నన్నపనేని శారదా, యువమోర్చా అధ్యక్షులు ఎల్లంకి సుధాకర్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు వాడవల్లి నాగేశ్వరరావు, కిసాన్ మోర్చా అధ్యక్షులు చౌడ నాగేశ్వరరావు, నాయకులు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురం యూత్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు...



ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని నారాయణపురం ఇందిరానగర్ కాలనీ యూత్ కమిటీ ఆధ్వర్యంలో భారతరత్న బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు మాజీ జెడ్పిటిసి కంచెపు వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ రాము, పాస్టర్ శ్రీనివాస్, చాపలమడుగు లాజర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దళితుల అభ్యున్నత కోసం అంబేద్కర్ అనేక చట్టాలను తీసుకొచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు చలిగంజ్ ఎలమంద, తడకమళ్ళ పుల్లయ్య, సంఘసాని సామేలు, చెన్నూరి వెంకటేశ్వర్లు, కోట గోపాలు, బంక నాగేశ్వరరావు, సంఘసాని శ్రీను, ఇందిరానగర్ యూత్ చందు, నరేష్, కోట వంశి, అనకాపల్లి మాధవరావు, చెన్నూర్ రామకృష్ణ, చందు కోట వంశీ, కోట లక్ష్మణ్, నారపోగు చింటూ, బంక చంటి సంఘసాని కార్తీక్, కాంపల్లి పండు, బంక రాము, కాంపల్లి రాజా, కాంపెల్లి సూర్య, కాంప్లె తంబి, సంఘసాని శ్రీహరి, సంఘసాని ప్రవీణ్ కుమార్, బంక యాకోబు, బంక నాగేశ్వరరావు,బంక చంటి, జుంజూనూరి ఆనందరావు, కాంపల్లి సాయి, కంచెపోగు నరసింహారావు, తడికమళ్ళ రాఘవులు, కంచెపొగు నాగేశ్వరరావు, చాపలమడుగు సాయికుమార్, తడకమళ్ళ ప్రశాంత్, నంద్రు రమేష్ కుమార్ నారాయణ రెడ్డి వారు అరటి పండ్లు స్వీట్ స్పాన్సర్ చేశారు. ఇందిరానగర్ యూత్ నారాయణపురం సభ్యులు పాల్గొన్నారు.

## కబడ్డీ షురూ...

- అంతర్ జిల్లాల స్థాయిలో పోటీల నిర్వహణ
- కబడ్డీ కూతతో పోటీలను ప్రారంభించిన దయాకర్ రెడ్డి.



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఏప్రిల్ 14 /అక్షరంన్యూస్ :/

శ్రీరామనవమికి మూడురోజుల ముందే పాలేరు నియోజకవర్గంలో ఆహ్లాద వాతావరణం నెలకొంది. కూసుమంచి మండలం జీళ్లచెర్వుకు చెందిన పొంగులేటి యువసేన కమిటీ ఆధ్వర్యంలో అంతర్ జిల్లాల స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. ఆదివారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కబడ్డీ కూత కూసి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామీణ క్రీడ కబడ్డీకి తొలి ప్రాధాన్యత ఇస్తూ పోటీలకు శ్రీకారం చుట్టిన కమిటీ సభ్యులను అభినందించారు. ఆహ్లాద వాతావరణంలో పోటీలను ముగించాలని కోరారు. పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం ఉంటుందని దయాకర్ రెడ్డి హామీ ఇచ్చారు.

## ఆశాజ్యోతి, పేదల పక్షపాతి...డా. బీఆర్ అంబేద్కర్



ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం వెంగన్నపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి ఘన నివాళులర్పించిన అంబేద్కర్ యువజన సంఘం వెంగన్నపేట. ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ భారతీయ సమాజంలోని అణగారిన వర్గాల ఆశాజ్యోతి, దళితుల ఆరాధ్యదైవం డా. భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్. సమాజంలోని కులపరమైన వివక్షను, అన్యాయాలను రూపుమాపడానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడటానికి తన జీవితాన్ని త్యాగం చేసిన సమాజ సేవకుడు, గొప్ప మానవతావాది. భారత దేశ తలరాతైన రాజ్యాంగా రచయిత, భారత దేశ ప్రతి ఒక్క పౌరుడుకి ఒట్టు హక్కుని కల్పించిన ప్రదాత ,పేదల పాలిట ఆశాజ్యోతి, గొప్ప సంగ సంస్కర్త , ప్రపంచ అపర మేధావి అని కొనియాడుతూ జై బీమ్ నినాదం చేస్తూ అంబేద్కర్ అభిమానులు, ప్రజలు..

## నవభారత వైతాళికుడు.. బాబా సాహెబ్ అంబేద్కర్



కొ త్త గూ డె ం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని వేడుకలు

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.14/ అక్షరం న్యూస్‌బీ కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని వేడుకలు నిర్వహించారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ప్రియాంక అల మరియు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జిల్లా అధికారులు ,అలాగే రాజకీయ పార్టీల నాయకులు ,ప్రజా సంఘాలు, మండల అంబేద్కర్ సంఘం నాయకులు అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జీవిత చరిత్ర ను వివరించారు.

## తెలగవరంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు..



ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని తెలగవరం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఇలారుపు వీరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మోత్కూరు శ్రీనివాసరావు, వెంకటేశ్వరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్యం, అజయ్, ప్రకాష్, మస్తాన్, ఏపూరి రామారావు, ఏసు పాదం, హరీష్, గ్రామ ప్రజలు, పెద్దలు, పిల్లలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో మహనీయులు అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే అతి పెద్దది..

- మహనీయునీ ఆశయానికి అనుగుణంగా యువత నడుచుకోవాలి..
- అంబేద్కర్ జయంతి వేడుకల్లో తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కొండలరావు



ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)

ప్రజాస్వామ్యంలో మహనీయులు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్దదని తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. కొండలరావు సూచించారు. ఆదివారం ఖమ్మంజిల్లా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో అంబేద్కర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో

జరిగే 133వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారమే వ్యవస్థలన్నీ నడుస్తున్నాయని తెలిపారు. సుదూర దృష్టితో ఆలోచించి ఆనాటి నుండి నేటి వరకు కూడా ఆ హక్కులు, విధులు రాజ్యాంగం ప్రకారమే జరుగుతున్నాయని గుర్తుచేశారు. దళితులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు, అందరికీ ఆమోద్యయోగ్యమైన రాజ్యాంగాన్ని రచించారన్నారు. యువత ఆ మహనీయుని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్సైను శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు.

ఎస్సై కొద్దిసేపు మహిళలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రావుల గోపి గౌడ్, ఏఆర్ కానిస్టేబుల్ గొడ్ల సురేష్, జర్నలిస్టులు గొడ్ల బాబురావు, కొత్తపల్లి విజయ్, ముఠామేస్త్రి గొడ్ల కిసింది, గ్రామస్తులు జి వెంకటరత్నం, ఇస్నపల్లి వెంకటయ్య, ఇస్నపల్లి శ్రీనివాసరావు, గొడ్ల రవి, రాకేష్, ప్రభాకర్, లక్ష్మణరావు, కృష్ణార్జున రావు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులందరు ఉన్నత స్థాయికి ఎదగాలి...

- విజ్ఞాన్ స్కూల్ ఆత్మీయ సమ్మేళనంలో బొర్రా రాజశేఖర్
- అంబేద్కర్ కు జయంతి సందర్బంగా నివాళి..



ఖమ్మం/ వైరా ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)

విద్యార్థులందరు ఉన్నత స్థాయికి ఎదగాలని తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ అన్నారు. వైరా టౌన్ లో ఉన్నటువంటి విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ లో ఆదివారం నిర్వహించిన పేరెంట్స్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన స్ఫూర్తితో పిల్లలందరూ మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అలాగే నవోదయలో సీట్ సాధించిన విద్యార్థులు జే.పావని, కే. వరుణ్ తేజ్ లను సన్మానించారు. ఈ సందర్బంగా పాఠశాల కారస్పాండెంట్ జయప్రకాశ్ మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి మా వంతు కృషి చేస్తమన్నారు. ప్రిన్సిపాల్ దిలీప్, స్టాఫ్ పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: పోలీస్ కమిషనర్..

ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)



భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కారించుకొని ఖమ్మం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాత పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బడుగు వర్గాల అభ్యున్నతి కోసం, జాతి నిర్మాణం కోసం అంబేద్కర్ చేసిన సేవలు అనితర సాధ్యమని అన్నారు. భారత రాజ్యాంగం పునాదులపైనే ప్రజాస్వామ్య దేశంగా మనం నిలబడడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్, స్పెషల్ బ్రాంచ్ సిఐలు సతీష్, హనూక్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి..

**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)

ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం కలెక్టర్, ఖమ్మం అర్బన్ పరిధిలోని ఖానాపూర్ సర్వే నెంబర్ 37 లో ప్రభుత్వ స్థలాల పరిరక్షణ చర్యలను తనిఖీ చేశారు. స్థలాలకు ఏర్పాటుచేసిన ఫెన్సింగ్, సిసి కెమెరాలు పరిశీలించారు. విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలు కాకుండా చూడాలన్నారు. ఫెన్సింగ్ చేసి, రక్షణ చేసిన స్థలాల్లో స్థానిక పిల్లలు, యువతకు క్రీడాప్రాంగణాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గుర్తించిన ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం కాకుండా ఫెన్సింగ్, సిసి కెమెరాల ఏర్పాటు తదితర చర్యలు వెంటనే చేపట్టి, నిఘా పెట్టాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆత్మీయంగా పలుకరించుకున్న స్నేహితులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 14/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2002-2003 పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. నాటి పూర్వ విద్యార్థులు దాదాపు 21 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ చదవిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి దేశ, విదేశాల్లో అత్యున్నత స్థానాల్లో స్థిరపడ్డారు. నాడు తమకు విద్యాబుద్దులు నేర్పిన చదువు చెప్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ప్రస్తుతం వారు స్థిరపడ్డ రంగాలు, అనుభవాలను మిత్రులతో పంచుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని ఆలింగనం చేసుకుని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొని ముఖాల్లో వెలుగులు నిండాయి. ఇక నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్ పడమటి శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు నిరంజన్, శ్రీశైలం, అశోక్ కుమార్, మల్లయ్య, చారీ, ఇస్మైల్, కిషన్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో కరీంనగర్ జిల్లా కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్ ఆధ్వర్యంలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి గుండోజు సంపత్, గ్రామ బూతు స్థాయి అధ్యక్షులు పాశం వెంకటయ్య, ఇజ్జిగిరి హరీష్, అన్నాడి రమణారెడ్డి, గ్రామ బీజేవైఎం కమిటీ కార్యవర్గ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 14/ అక్షరం న్యూస్ : ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి ప్రజల అవసరాలు, హక్కులను తెలిపిన మహా నాయకుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అన్ని రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో అంబేద్కర్ కు అధికారులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని మారుస్తామన్న రాజకీయ పార్టీలను “ఓడించండి” - సిరిసిల్ల లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ శ్రేణులు

రాజేంద్ర సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి 133వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగాన్ని రచించిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమాజంలో ఉన్న అసమానతలు తొలగించి అగ్రవర్ణాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా దళితుల ఆలయ ప్రవేశం కోరుతూ అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసి అందరికీ సమాన హక్కులు ఉండాలని కులమత బేధం లేకుండా భారతీయులందరూ ఐక్యంగా ఉండాలని ఆశించిన మొదటి వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రేనని కాంగ్రెస్ శ్రేణులు కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చాలన్న కెసిఆర్ ను ప్రజలు తగిన బుద్ధి చెప్పి గత అసెంబ్లీ ఎన్నికలలో ఓడించారని అన్నారు. ఇప్పుడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి 480 ఎంపీ సీట్లు వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచనలో ఉన్నారని మండిపడ్డారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని ఆలోచన ఉన్న ఏ పార్టీలైనా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మట్టి కరిపించి ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి క్యాంపెన్ కమిటీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, మాజీ పీసీసీ కార్యదర్శి గడ్డం నర్సయ్య, మాజీ జిల్లా అధ్యక్షులు నాగుల సత్యనారాయణ, కత్తెర దేవదాస్, రాగుల జగన్, మ్యాన ప్రసాద్, ఎల్లె లక్ష్మీనారాయణ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ వార్డు ముష్టిపెల్లి లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు

**-ఘనంగా నిర్వహించిన బిజెపి కౌన్సిలర్ బోల్గం నాగరాజు గౌడ్**



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్): సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పదవ అవార్డు చిన్న బోనాల ముష్టి పెల్లిలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలను స్థానిక బిజెపి కౌన్సిలర్ బోల్గం నాగరాజుగౌడ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజుగౌడ్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలే గర్వించదగ్గేలా భారత రాజ్యాంగాన్ని రచించిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సమాజంలో ఉన్న అసమానతలు తొలగించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెనని కొనియాడారు. అగ్రవర్ణల ఆధిపత్యానికి వ్యతిరేకంగా దళితుల ఆలయ ప్రవేశం కోరుతూ దళితులు నీళ్లు తాగితే ఆ బాయి మైల పడుతుందనే అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసి భారతదేశంలో అందరికీ సమాన హక్కులు ఉండాలని కుల మత లింగ బేధాలు లేకుండా భారతీయులందరూ ఐక్యంగా ఉండాలని ఆశించిన మొదటి వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కరేనని అన్నారు. అంబేద్కర్ ఏ ఒక్క కులానికి చెందిన నాయకులు కాదని అంబేద్కర్ ఒక విజ్ఞానని ఆయన ప్రతిభను గుర్తించి మన భారత దేశంలోనే కాక ఇతర దేశాలలో కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పెడుతున్నారంటే మనం ఎంతగానో గర్వపడాలన్నారు. గత పది సంవత్సరాలుగా మన ప్రియతమ ప్రధానమంత్రి మోడీ అధికారంలోకి వచ్చిన నుండి దళితులకు వనగారి వర్గాల అభ్యున్నతికి పాటుపడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నారని భారతదేశానికి రాష్ట్రపతి ప్రథమ పౌరులుగా ఒక గిరిజన మహిళను చేసిన ఘనత మన మోడీకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## సంస్కరణలకు ఆద్యుడు అంబేద్కర్

**ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**



హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్):

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని భీమదేవరపల్లి మండల మహనీయుల ఉత్సవ కమిటీ సభ్యులు కొనియాడారు. ఆదివారం అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ మాట్ల వెంకటస్వామి మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాల, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సామాజికంగా, ఆర్థికంగా అందరినీ సమానంగా చూడాలని రాజ్యాంగాన్ని రూపొందించడంతో నేటికీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే దేశం నడుస్తోందన్నారు. విద్యార్థి దశ నుంచే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని వారు కొనియాడారు.ముందుగా ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండలంలో పలుచోట్ల దళిత సంఘాల నాయకులు ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్, జెడ్పిటిసి వంగ రవీందర్, అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్లు ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి రాజు, మహనీయుల ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి గజ్జల రమేష్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, కండె సుధాకర్, డ్యాగల సారయ్య, మాడుగుల కొమురయ్య, మాడుగుల గోపి, కొమ్ముల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అంబేద్కర్ జయంతి



హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా భారతరత్న అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలు, దేశంలో తీసుకొచ్చిన పలు సంస్కరణల గూర్చి వివరించారు.ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి యం.పి.పి జక్కుల అనిత రమేష్,మాజీ యం.పి.పి. సంగ సంపత్, గ్రామ మాజి సర్పంచ్ ఎర్రబెల్లి చంద్రకళ తిరుపతిరావు , గ్రామ పెద్దలు, యువకులు, బహుజన బిడ్డలు కులాలకు,మతాలకు అతీతంగా జయంతి వేడుకల్లో పాల్గొని, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్

పాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు



కోహెడ/సిద్దిపేట,ఏప్రిల్ 14(అక్షరం న్యూస్)దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, పాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు అన్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా కోహెడ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవేందర్ రావు మాట్లాడుతూ.. దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. కుల వివక్ష కారణంగా ఎన్నో అవమానాలను ఎదుర్కొన్న ఆయన ప్రపంచ మేధావిగా పేరుగాంచి భారతదేశం గర్వించే స్థాయికి ఎదగడం భారతీయులందరికీ గర్వకారణమని అన్నారు. అంబేద్కర్ గనక భారత రాజ్యాంగం రాయకపోయుంటే ఈరోజు మనమంతా ఇలా ఉండేవారం కామని, అంబేద్కర్ కలలు గన్న కుల రహిత సమ సమాజం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయవలసిన అవసరం ఉందని పాక్స్ చైర్మన్ దేవేందర్ రావు పేర్కొన్నారు. మహనీయుని జయంతి సందర్భంగా తన స్వంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు దేవేందర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో.. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ రాగుల శ్రీనివాస్, కమిటీ సభ్యులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యువతకు వాలీబాల్ కిట్టు అందజేత..



కోహెడ/సిద్దిపేట,ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్) కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన వడ్డెర కాలనీ యువకులకు అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా నీటిపారుదల శాఖ డీఈ చక్రం శంకర్ వాలీబాల్ కిట్టును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడుదారుల్లో నడవకుండా ఉండాలని, క్రీడలతో మానసికోల్లాసంతో పాటు స్నేహం భావం పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి లక్ష్మణ్, పెద్దలు తడకపల్లి దుర్గస్వామి,మైల తిరుపతి,యువకులు కొంపల్లి శశిధర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల /గంభీరావుపేట /ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి,అంబేద్కర్ సంఘాల నాయకులు నివాళులు అర్పించారు.కేకు.ఈ సందర్భంగా దోషాల చంద్రం మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కోసం అహర్నిశలు శ్రమించిన మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత ఒక స్వతంత్ర దేశాన్ని ప్రజాస్వామ్యంగా ప్రజా గణతంత్ర ఆవిర్భావానికి మార్గం సుగమం చేసిన భారతదేశంలోని అత్యున్నత నాయకులు బాబాసాహెబ్ అంబేద్కర్ వారి ఆదర్శాలను పాటిస్తూ సాంఘిక దురాచారాల నిర్మూలనకు కృషి చేయాలని అన్నారు.కొందరు రాజకీయ నాయకులు రాజ్యాంగాన్ని మారుస్తామని, పిచ్చుకుతలు కుస్తున్నారని,రాజ్యాంగం నచ్చకపోతే దేశం విడిచే వెళ్లారని అన్నారు.యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని అడుగుజాడల్లో ముందుకు నడవలనీ , బడుగు బహీనవర్గాలకు కాకుండా అందరివాడని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ శ్రీధర్ పంతులు, పలువురు రాజకీయ నాయకులు,అంబేద్కర్ సంఘాల నేతలు, యువత, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని కుట్రలు చేసినా ఎంపీగా బండి సంజయ్ గెలుపు ఖాయం



**బిజెపి బెజ్జంకి మండలం సోషల్ మీడియా కన్వీనర్ దొడ్ల ప్రశాంత్**

బెజ్జంకి/సిద్దిపేట,ఏప్రిల్ 14(అక్షరం న్యూస్)ఎన్ని కుట్రలు చేసినా కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ కుమార్ గెలుపుని ఎవరు ఆపలేరని ఆయన గెలుపు ఖాయమని భారతీయ జనతా పార్టీ బెజ్జంకి మండలం సోషల్ మీడియా కన్వీనర్ దొడ్ల ప్రశాంత్ స్పష్టం చేశారు. బెజ్జంకిలో ప్రశాంత్ విలేకరులతో మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ బండి సంజయ్ పై అనుచిత వాక్యాలను వెంటనే ఉపసంహరించుకో వాలి అన్నారు. రైతుల కోసం అహర్నిశలు ప్రభుత్వాన్ని ప్రశ్నించి రైతుల సమస్యల కోసం పోరాటాలు నిర్వహిస్తున్న వ్యక్తి బండి సంజయ్ కుమార్ అని బండి సంజయ్ కుమార్ రైతు దీక్ష చేపడితే కాంగ్రెస్ నాయకులు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు కనీసం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థిని ఎవరో కూడా తెలియని పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారని ముందు మీ పార్టీ పరిస్థితి మాట్లాడాలని మీరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గెలుపుని ఎవరు ఆపలేదన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్ రైతులపై మీకు చిత్తశుద్ధి ఉంటే రైతులకు పంట నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చికిత్స పొందుతూ బాలుడి మృతి

హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 14(అక్షరం న్యూస్):



రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందిన ఘటన మండలంలోని రత్నగిరిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు మండలంలోని రత్నగిరి గ్రామానికి చెందిన రాహుల్ (16) శుక్రవారం సాయంత్రం రాంనగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు ఆదివారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వంగర ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 14/ అక్షరం న్యూస్ : అసమానతలు, దురహంకారంపై అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపులి కిషన్ అన్నారు. ఖానాపూర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపుల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొందరివాడు ఓ ఒక్క వర్గానికో సొంతం కాదు అన్ని ఆయన అందరివాడు అన్ని ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి ప్రజల అవసరాలు, హక్కులను తెలిపిన మహా నాయకుడు అని తెలిపారు.దళితుల రాజకీయ హక్కులు, సామాజిక స్వేచ్ఛ కోసం పనిచేశారు. అన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.దళితుల నాటి సమాజంలో ఉన్న వివక్షను పారద్రోలడానికి అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మన్నె గండయ్య, బి ఆర్ ఎస్ పార్టీ గండిపేట్ మండల అధ్యక్షులు రామేశ్వరం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం కృషిపై ఆధారపడాలి : కార్పొరేటర్ లంకల నిఖిలా సంగారెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 14/ అక్షరం న్యూస్ : మహిళలు ఆత్మ విశ్వాసంతో ఆసక్తి ఉన్న రంగాలపై దృష్టి సారించి ఆర్థిక పురోగతి సాధించాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ లంకల నిఖిలా సంగారెడ్డి సూచించారు. ఆదివారం లంకల నిఖిల సంగారెడ్డి ఆధ్వర్యంలో కిస్మత్పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్థానిక మహిళల కోసం ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిక్షణా శిబిరాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనేందుకు తమ పేరు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు తన వంతు ప్రోత్సాహంగా ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. కుట్టు శిక్షణకు కావలసిన సామాగ్రినంత ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు 9908212373,9393553611,7670957774 లలో సంప్రదించి తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 14/ అక్షరం న్యూస్ :డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర జయంతి వేడుకలలో కార్పొరేటర్ బుర్ర మహేందర్ గౌడ్ కార్పొరేటర్ పాపయ్య యాదవ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## బీజేఎంసీ కార్యాలయం నందు అంబేద్కర్ జయంతి వేడుకలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 14/ అక్షరం న్యూస్ : డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని బండ్లగూడ జాగీర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి కమీషనర్ బి. శరత్ చంద్ర నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మంజులత, జేఏఓ కృష్ణయ్య, ఏఈఈ రాజ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్, సీనియర్ అసిస్టెంట్స్, జూనియర్ అసిస్టెంట్స్, బిల్ కలెక్టర్స్ ఇతరులు పాల్గొన్నారు..

## మణికొండలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 14/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మణికొండ మున్సిపల్ చైర్మన్, రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కస్తూరి నరేందర్ అంబేద్కర్ పలు కార్యక్రమాల్లో పాల్గొని పూలమాలలు వేసి అంబేద్కర్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, కౌన్సిలర్లు పురుషోత్తం, లక్ష్మీనారాయణ, ఎం ఆర్ పి ఎస్ గండిపేట్ మండల్ ఉపాధ్యక్షులు అర్జున్, సీనియర్ నాయకులు మహేష్ రెడ్డి, నరేష్, ముత్యాలు, ప్రభావతి, ఇందిర, చిరంజీవి, అనిల్, ప్రవీణ్ కుమార్, సావిత్రి, శ్రీనివాస్ గౌడ్, రాజంత్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ తరం మాధర్ థెరిసా జన్మదిన వేడుకలు




హన్మకొండ జిల్లా /బాల సముద్రం /అక్షరం న్యూస్ :

అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్ మరియు ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని స్పందన మానసిక దివ్యాంగుల ఆశ్రయం లో కేక్ కట్ చేసి పిల్లల మధ్య జరుపుకోవడం జరిగింది. ఆనందనిలయం అనాథ ఆశ్రయం లో ని పిల్లలకు పండ్లు,స్నాక్స అందించి,లార్డు వృద్ధ ఆశ్రయంలో అన్నదానం నిర్వహించడం జరిగింది. అనాథలు , వృద్ధులు, దివ్యాంగుల మధ్య జన్మదినోత్సవ సంబరాలు నిర్వహించు కొని వారి తో పాటు ఆనందంగా గడిపారు, వారితో పాటు పాటు భోజనము చేయడం జరిగింది. డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ పుట్టిన రోజు అంటే మనం మాత్రమే పార్టీలు చేసుకుని సంతోషంగా ఉండటం కాదని పది మందిని కలుపుకుని, పదిమందికి ఆనందాన్ని పంచడమే నిజమైన పుట్టిన రోజు పండుగ అన్నారు, గత 30 సంవత్సరాలుగా ఇలా ఆశ్రమాలల్లో జరుపుకోవడమే అలవాటని అదే ఎంతో సంతృప్తిని అందిస్తుందని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు ,ఈ పిల్లలు, వృద్ధల ఆనందము చూసాక ఎంతో సంతోషం,సంతృప్తి కలిగిందని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు, ఈ కార్యక్రమం లో డాక్టర్ అనితా రెడ్డి తో పాటు, కరుకాల రామ్ రెడ్డి, కరుకాల ఆర్వికా,, సుచరిత , అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలి... తరాల వీరేష్ యాదవ్...



మహబూబాబాద్/కేసముద్రం/ఏప్రిల్ 14/అక్షరం న్యూస్:-డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు తరాల వీరేష్ యాదవ్ అన్నారు.భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం నాడు కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమ సమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు.అంటరానితనాన్ని రూపుమాపడానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు.అంబేద్కర్ కొందరి వాడు కాదని అందరి వాడని గుర్తు చేశారు.అంబేద్కర్ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు.అంబేద్కర్ ఆశయాల్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని వారు అన్నారు.భారత స్వాతంత్ర్య పోరులో అంబేద్కర్ కృషి ఎంతో ఉందని అన్నారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలితంగా రిజర్వేషన్ ఫలాలు అందరికీ దక్కాయని వారు కొనియాడారు.నేటి తరం యువత అంబేద్కర్ ఇలాంటి మహనీయున్ని ఆదర్శంగా తీసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో వల్లందాస్ రవి,ఏల్పుగొండ ఏలియా,పోలెపాక నాగరాజు,కంటిపూడి అరుణ్,ఏకాంబరం,మిట్టగడుపుల మహేందర్,వంగాల అశోక్,ప్రభురాణి తదితరులు పాల్గొన్నారు...

## అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 14/ అక్షరం న్యూస్ : అంబేద్కర్ 133 జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్, లక్ష్మిగూడ, వాంబే కాలనీ వద్ద గల అంబేద్కర్ విగ్రహలకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. అంబేద్కర్ కేవలం ఒక్క జాతికి సంబంధించిన వ్యక్తి కాదని, ఆయన అందరి మనిషని చెప్పారు. ఆరోజు మహాత్మ గాంధీతో పోల్చి చూడదగిన గొప్ప నాయకుడన్నారు. బడుగు బలహీన వర్గాలు, దళిత గిరిజన వర్గాల కోసం ఏ కార్యక్రమం చేసినా అవన్నీ అంబేద్కర్ ఆలోచన నుంచి వచ్చినవేనని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో బాబా సాహెబ్ అపూర్వమైన కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ గౌడ్, యూత్ అధ్యక్షులు రఘు యాదవ్, సరికొండ వెంకటేష్, రమేష్ ముదిరాజ్, శేఖర్ , రాధాకృష్ణ , స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన బాటలోనే

### పయనించాలని : ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 14/ అక్షరం న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాణ డా.బీఆర్ అంబేద్కర్ అందరికీ స్ఫూర్తి అన్ని మణికొండ బిఆర్ఎస్ పార్టీ రామకృష్ణారెడ్డి అన్నారు. డా.బీ.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా మణికొండ మర్రిచెట్టు సర్కిల్ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సమాజం చేత దుర్భరమైన వివక్షను, అవమానాలను ఎదుర్కొన్న అంబేద్కర్ గొప్ప మానవతావాది, అన్నారు. విద్య, ఉద్యోగ రంగాలలో స్త్రీలకు సమాన అవకాశాలు, ఆస్తులలో సమాన వాటాలు ప్రతిపాదించిన మానవతావాది అంబేద్కర్ అన్నారు.అంబేద్కర్ జీవితం మనందరికీ స్ఫూర్తి దాయకమని, నేటి యువత ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ రాములు, డాక్టర్ కీర్తి లతా, లక్ష్మి శ్రీ, కుమార్, శివగాంగ, లక్ష్మణ్ రావు, రాజేంద్రప్రసాద్,అరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన. నాయిని రాజేందర్ రెడ్డి



హన్మకొండ జిల్లా /కాంగ్రెస్ భవన్ /అక్షరం న్యూస్ : భారత జ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం నేడు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం అంబేద్కర్ సెంటర్ లో ఉన్న అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు %ఢ% హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..స్వాతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రి డాక్టర్ అంబేద్కర్ దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికతకోసం తన జీవితం చివరి వరకూ పోరాటం చేశారు.రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా అంబేద్కర్ విశేష శ్రమకోర్చి రాజ్యాంగ రచన చేయడం ఆయన జీవితంలో ప్రముఖ ఘట్టమని.కుల, మత రహిత ఆధునిక భారతావనికి కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారు. దళితుల నాటి సమాజంలో ఉన్న వివక్షను పారద్రోలడానికి అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది అన్నాడు.అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయింది.బడుగు, బలహీనవర్గాలను దగ్గర నుంచి చూసిన వ్యక్తిగా అంబేద్కర్.. వారి అభ్యున్నతకి రాజ్యాంగంలో రిజర్వేషన్ల అంశాన్ని చేర్చి వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, వేముల శ్రీనివాస్, టిపిసిసి రాష్ట్ర మైనారిటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రహీమున్నిస్సా బేగం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఇటుక్ అద్యక్షుడు కూర వెంకట్, జిల్లా ఎస్.సి. డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ రామకృష్ణ, జిల్లా ఏఐటీయూబ్ల్యూ సి అధ్యక్షురాలు గుంటి స్వప్న, మహిళా నాయకురాలు ఏం.వి. సమత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొంత సారంగం, ఎర్ర మహేందర్, కోన శ్రీకర్, డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ జాఫర్, గాండ్ల స్రవంతి, టి., మనోహర్, బంక సతీష్ యాదవ్, బి. శ్రీధర్ యాదవ్, వల్లపు రమేష్, నాయకులూ బాలు నాయక్, మల్లం కుమార్, చేపురి శ్యాం, నాగ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల సాధనలో కలిసి నడుద్దాం.మాజీ ఎమ్మెల్యే.చల్లా ధర్మారెడ్డి



హన్మకొండ జిల్లా/ పరకాల టౌన్ /అక్షరం న్యూస్ :

పరకాల:భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా పరకాల పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లోని అంబెద్కర్ విగ్రహానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. సామాజిక న్యాయం సూత్రంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజల గుండెల్లో కొలువై ఉన్నారని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు.తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు తర్వాతనే మాజీ సీఎం కేసీఆర్,బి.ఆర్.ఎస్. ప్రభుత్వ హయాంలో దళితులకు న్యాయం జరిగిందన్నాడు.దేశానికే ఆదర్శంగా నిలిచేలా దళితుల భ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దుచేయకుండా పునః ప్రారంభించి దళిత కుటుంబాలకు న్యాయంచేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా తెలంగాణ నూతన సచివాలయానానికి డా. బి.ఆర్ అంబెద్కర్ పేరు పెట్టి సచివాలయం సమీపంలో 125 ఫీట్ల ఎత్తైన ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత బి.ఆర్.ఎస్.ప్రభుత్వానిదన్నాడు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,బి.ఆర్.ఎన్.నాయకులు,కార్యకర్తలు,యూత్,మహిళా నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



-చొప్పదండి లో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమం

చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణ కేంద్రంలోని స్థానిక డా .బీ. ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ అధ్యక్షులు కడారి గంగరాజు ఆధ్వర్యంలో డా.బీఆర్.అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరాజ ,ఎంపీపీ చిలక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల -సౌజన్య లు జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంధకారాన్ని చీల్చివెలుగులోకి రండి, ఒక వర్గం ప్రజలను అణుగదొక్కే అధికారం మరొక వర్గానికిలేదు. “విన్నపాలతో విజ్ఞాపనలతో ఈ వ్యవస్థ మారదు. మన హక్కులనుసాధించుకోవాలంటే నిరంతర పోరాటమే శరణ్యం” అని అంబేద్కర్ తెలిపాడని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విజయలక్ష్మి, గుమ్లాపూర్ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, కౌన్సిలర్స్ మహేశ్వరి సంధ్య, బిజిలి అనిత, రాజన్నల ప్రణీత, పెరమళ్ళ మానస, కొత్తూరు మహేష్ స్వతంత్ర భారతి నరేష్, పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి కల్లెపెల్లి అరవింద్, గొల్లపల్లి మోహన్ సంఘ వ్యవస్థాపకులు ఉద్యోగులు సముద్రాల అంజయ్య, బత్తుల భూమయ్య, రత్నం, రాజేశం, రమేష్ తిరుపతి, అన్ని గ్రామాల అధ్యక్షులు, సంఘ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 14 అక్షరం ప్రతినిధి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకుని ఆయనకు పూలమాలవేసి నివాళులర్పించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో నాయకులు, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**మహబూబాబాద్/కేసముద్రం/ఏప్రిల్ 14/అక్షరం న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు పందుల అనిల్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు వల్లందాసు రవి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏల్పుగొండ ఏలియా,ఎంపీటీసీ కృష్ణమూర్తి,మాజీ సర్పంచ్ సారయ్య పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,ఈ సమాజానికి చేసిన సేవలను కొనియాడుతూ ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు.రాజ్యాంగం మనకిచ్చిన హక్కుల వలనే దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తిరగ గలుగుతున్నారనీ ఈ రాజ్యాంగమే లేకపోతే మన బతుకులు మారేవి కావన్నారు.సింబల్ ఆఫ్ ఈక్వాలిటీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ప్రపంచంలో ఏ ఒక్కరికి దక్కని గౌరవం అంబేద్కర్ సొంతమని అందుకే ఆయన అందరివాడు అయ్యాడని అన్నారు.రాజ్యాంగం పరిరక్షణ కోసం పని చేయాలని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.అనంతరం తన పదవి కాలంలో ఉప్పరపల్లి గ్రామానికి సర్పంచిగా ఉండి విశిష్ట సేవలు అందించినందుకు గాను ఎలుబోయిన సారయ్యను అంబేద్కర్ యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పోలె పాక నాగరాజు,మందసాయిబాబా,అన్నెపాక వెంకన్న,ఏర్పుల యాకన్న,సంకు శ్రీను,నూకల వెంకన్న,యాకరాజ్యం,మంద నాగన్న,విద్యార్థి నాయకులు మంద ప్రవీణ్,మహేష్, కంచవెంకన్న,మదార్,మెట్టు రవీందర్,కంది వెంకన్న,కట్టయ్య,బుచ్చిరాములు, మిట్టగడుపుల మహేందర్,తండ సంపత్,పందుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పాఖాల రైతు మిత్ర 19వ వార్షిక మహాసభ

- ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు గులాంబాబా



**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ ఏప్రిల్ 14 అక్షరం న్యూస్:** మండల కేంద్రంలోని రైతులు 2005 సంవత్సరంలో 70 మంది సభ్యులు సంఘంగా ఏర్పడి పాఖాల రైతు మిత్ర సంఘముగా నామకరణం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. నేడు 19వ వార్షిక మహాసభ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. సంఘ సభ్యుడు 200 రూపాయల పొదుపును అలవాటు చేసుకున్నారు. సంఘం జరిపిన ఆర్థిక లావాదేవిలు ప్రస్తుతం 40 లక్షల రూపాయలతో సంఘం అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుందని తెలిపారు. ఈ వార్షిక మహాసభలో 18 వ వార్షిక మహాసభ యొక్క లెక్కలు చదివి వినిపించగా సభ్యులు ఆమోదించనైనది. సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక నూతన అధ్యక్షుడిగా గులాంబాబా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి పథకంలో నడిపించుటకు సహాయ సహకారాలు అందించిన సభ్యులకు పాలకవర్గ సభ్యులకు రెండోసారి నా ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఎడ్ల బిక్షం రెడ్డి, పాలకవర్గ సభ్యులుగా నరసింహరాములు వల్లెపు శ్రీను, శ్రీను, వీరస్వామి మధుసూదన్ రెడ్డి వాసుదేవరెడ్డి పోశెట్టి తక్కలపల్లి రమేష్, కుంచారపు వెంకట్రెడ్డి సత్తిరెడ్డి పాలకవర్గ సభ్యులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**ఓదెల /పెద్దపల్లి ఏప్రిల్14(అక్షరం న్యూస్:)** ఓదెల మండలంలోని పొత్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జయం పోత్కపల్లిలో గెట్ టూగేదర్ 2009-10బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా తమతో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులను ఒక్కొక్కరు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా పూర్వ గురువులను స్మరించుకుంటూ వారికి ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. అనంతరం వారికి చదువు నేర్పిన గురువులను మర్యాద పూర్వకంగా ఆహ్వానించి ప్రసెంటేషన్,శాలువాలతో సత్కరించారు.వారికీ చదువు నేర్పిన నలుగురు గురువులు కీర్తిశేషులు కాగా వారికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ వాళ్ళ తోటి స్నేహితులు ఎక్కడెక్కడి నుంచో అందరూ14సంవత్సరల తరువాత కలువడం తమకు సంతోషంగా ఉందన్నారు.,గురువులు వారి వారి యొక్క మధురమైన జ్ఞాపకాలను ఆ పాఠశాలలో జరిగిన సంఘటనలను సంతోషంగా పంచుకున్నారు.పాఠశాల విద్య అనేది ఒక అపురూపమైన కనుక అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో, గురువులు,పూర్వ విద్యార్థులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

## మల్లన్నపల్లె లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుక

**చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్ ):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి ఉత్సవాలు చొప్పదండి మండలం మల్లన్న పల్లె గ్రామంలో మల్లన్నపల్లె అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి గ్రామ పెద్దలు , యువకులు అంబేద్కర్ సంఘం కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు భక్తు సంతోష్ కుమార్, జనరల్ సెక్రెటరీ దుర్గం చరణ్ తేజ్,క్యాషియర్ బండారి సంపత్, సంఘం సభ్యులు అందరూ పాల్గొన్నారు.



# ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం

- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 14 అక్షరం ప్రతినిధి:** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకొని శేరిలింగంపల్లి డివిజన్ లోని గోపినగర్ దర్గా, రాజీవ్ గృహకల్ప వద్ద రాగం దంపతులచే తమ సొంత ఖర్చులతో నిర్మించినటువంటి గోపినగర్ అంబేద్కర్ భవన్ యందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిధులుగా విచ్చేసి పూలమాలవేసి నివాళులర్పించార ఈ సందర్భంగా గోపినగర్ దర్గా వద్ద ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపు ను ప్రారంభించారు. ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గోపినగర్ అంబేద్కర్ భవన్ యందు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమమును కార్పొరేటర్ ప్రారంభించి స్వయంగా ప్రజలకు వడ్డించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. వారిని స్మరించుకొని వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవటం ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమానికి ఎన్నో పథకాలను తీసుకువచ్చి దళితుల సాధికారతకు పాటుపడిందని, దళిత బంధుతో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు ఎలా అందాలో గొప్ప నిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. వారి కీర్తికి గుర్తింపుగా హైదరాబాద్ లో 125 అడుగుల విగ్రహాన్ని నిర్మించి గౌరవిస్తుందన్నారు. అంబేద్కర్ ఒక జాతికి చెందిన వ్యక్తి కాదని అన్ని వర్గాల ఆరాధ్య దైవమన్నరు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన స్ఫూర్తితో ప్రతిఒక్కరు వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ, ప్రొఫెసర్ పసునూరి రవీందర్, సీనియర్ పాత్రికేయులు వినయ్ గౌడ్, గోపినగర్ దర్గా: ముసలయ్య, హనుమంతు రావు, దస్తగీర్, రామమూర్తి, జగదీష్, సుభాష్ రవి, శంకర్, రజాక్, ఖాజా, రియాజ్, ఇజాజ్, గఫూర్, అబ్దుల్ గని, ఇర్ఫాన్, ఇలియాస్, వెంకటేష్, ఏసు రాజీవ్ గృహకల్ప: బసవయ్య, జమ్మయ్య, హనుమంతు, గౌతమ్, బాలయ్య రాజు, రాజు, గోరప్ప, షఫీ, ఎల్లప్ప, జయ, కళ్యాణి, కుమారి, శశికళ కాలనీ వాసులు. గోపినగర్: కాశిమ్ సర్, కే ఎన్ రాములు ఆనంద్ కుమార్ నరసింహ సత్యనారాయణ దుకారాం రాజేందర్ దేవి ప్రసాద్ సుధాకర్ గోపిదాస్ నరసింహ మనీష్, రవి, శంకర్ బ్యాండ్ రాజు చంద్రకాంత్ కిరణ్ గౌతమ్, భాగ్యలక్ష్మి, జయ, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుడే లేకుంటే మనం ఎక్కడ?

**మహబూబాబాద్ జిల్లా గంగారం ఏ(పిల్ 14(అక్షరం న్యూస్):** మనపై చేసిన కక్ష సాధింపు కుట్రలను.. ఆయన అందించిన రాజ్యాంగం యొక్క హక్కుల ద్వారానే పోరాడి గెలిచాం.. అందుకే నేడు ఈ ప్రజాస్వామ్యంలో గౌరవప్రదమైన స్థానంలో ఉన్నాము.. దీనికంతటికి కారణం ఆ మహనీయుడు, భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు... ప్రజలందరికీ ముందస్తుగా అంబేద్కర్ గారి 133వ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు రాజ్యాంగం రాసిన వ్యక్తికి 32 డిగ్రీలు ఉన్నాయి వారిని విమర్శించే వారికీ సంతకం సరిగా పెట్టడం రాదు ప్రపంచ జ్ఞాని జయంతి శుభాకాంక్షలు విద్యతోనేలి అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని లినమ్మినలి ప్రపంచ మేధావి బాటలో విద్యార్థులు విద్యతోనే వివేకం అని ఆ విద్యార్థుల మధ్యన త్యాగాల తల్లి రామబాయి అంబెడ్కర్ గారి జీవిత చరిత్ర పుస్తకంతో పాటు భారత రాజ్యాంగ పుస్తకంతోలి బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 133వ జయంతి భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 133వ జయంతి శుభాకాంక్షలు .



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి.. దేశంలో అన్ని వర్గాల వారికి ఆర్థిక సామాజిక,రాజకీయ రంగాల్లో సమన్వయం కోసం అతిపెద్ద రాజ్యాంగాన్ని నిర్మించిన....భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆయనకు స్మరించుకుంటూ అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరిద్దాం. సమసమాజ స్వాప్నికుడు, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఇవే మా ఘన నివాళులు. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డా? బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఈకార్యక్రమంలో కన్నాయి గూడెం బిఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి అంజన్ రావు బిఆర్ ఎస్ వీ జిల్లా నాయకులు దుర్గం రాజుకుమార్ అంబేద్కర్ యువజన సంఘము కన్నాయి గూడెం మండల అధ్యక్షులు కావిరి నర్సింహా రావు మూఢనమ్మకాల నిర్మూలన సంఘం మండల అధ్యక్షులు గంధర్ల అంజయ్య శ్రీ కళ వేదిక ములుగు జిల్లా కార్యదర్శి కుమ్మరి నారాయణ తరపున ఘన నివాళులు అర్పిస్తున్నాము.

# దశాబ్దాలుగా అంబేద్కర్‌కు భారతరత్న నిరాకరించిన పార్టీ కాంగ్రెస్

- కందుల సంధ్యారాణి

**జ్యోతి నగర్ ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** బీజేపీ ఆధ్వర్యంలో గోదావరిఖని లో అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. పైతరి రాజు ఆధ్వర్యంలో ఎఫ్సిఐ క్రాస్ రోడ్డు లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకి బీజేపీ రామగుండం ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు భారతరత్న ప్రధానం చేయడం కేంద్రంలో బీజేపీ మద్దతుతో ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే సాధ్యమయ్యిందని కందుల సంధ్యారాణి అన్నారు. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా బాబాసాహెబ్ అంబేద్కర్‌కు భారతరత్న నిరాకరించిందని, అలాగే అంబేద్కర్‌ను ఎన్నికల్లో ఓడించడానికి రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ కుట్ర చేసిందని అన్నారు. "ఈ కాంగ్రెస్ రెండుసార్లు బాబాసాహెబ్ అంబేద్కర్‌ను గెలవనివ్వలేదు. దశాబ్దాల తరబడి పాత పార్లమెంట్, సెంట్రల్ హాల్‌లో బాబాసాహెబ్ చిత్రపటం పెట్టకుండా దశాబ్దాలుగా కాంగ్రెస్ కాలయాపన చేసింది తప్ప అంబేద్కర్ కి ఎక్కడా సముచిత స్థానం కల్పించలేదు. 1990లో విపి



సింగ్ నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం బిజెపి మద్దతుతో కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు అంబేద్కర్‌కు మరణానంతరం భారతరత్న పురస్కారం లభించింది. బీజేపీ మాత్రమే అన్ని కులాలకు, వర్గాలకు, మతాలకు సామాజిక న్యాయం చేకూర్చగలదని అందుకే 10 ఏళ్ల అయినా దేశ ప్రజలు ఇంకా గుండెల్లో పెట్టుకుంటున్నారు అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చడానికి బీజేపీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది అని మాది మాటల పార్టీ కాదు చేతల పార్టీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంతు గౌడ్, సులవ లక్ష్మీ నరసయ్య, మావాది రామన్న, పెద్దపల్లి రవీందర్, జక్కుల నరహరి, మండల అధ్యక్షులు కోడూరు రమేష్, గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్, నవీన్ గౌడ్, పార్లిమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ సుమంత్ పటేల్, నాయకులు కోమల మహేష్, శ్యామ్ పటేల్, పంగ రవి, తిరుపతి సత్యం, నరసింహారెడ్డి, మహేందర్, బరుపాటి నారాయణ, ఆలకుంట మహేష్, చింటూ, బియ్యాల మహేందర్, రమేష్ మరియు బీజేపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్





- కార్పొరేటర్ హమీద్ పటేల్

**శేరిలింగంపల్లి ఏప్రిల్ 14 అక్షరం ప్రతినిధి:** కొండాపూర్ డివిజన్ బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోనీ సిద్దిక్ నగర్ లోని అంబేద్కర్ కూడలి వద్ద ఉన్న బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, స్థానిక నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాలకు, అణగారిన పేద ప్రజల అభ్యున్నతి కొరకు, రాజ్యాంగాన్ని రూపొందించి, సమసమాజంలో సమాన హక్కులు కల్పించిన గొప్ప మానవతావాది బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. కుల వ్యవస్థలో పెను మార్పులు తీసుకోని వచ్చి అట్టడుగు కుల వర్గాలకు అండగా నిలిచినా సంఘ సంస్కార్త బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ ని అన్నారు. ప్రజాస్వామ్యంలో అంటరానితనం, కుల నిర్మూలన, ఆర్థిక సంస్కరణలు, చదువు, ఉద్యోగాలలో సమాన రిజర్వేషన్ల కల్పన వంటి విషయాలలో ఎనలేని కృషి చేసి, భారతదేశ చరిత్రలో చిరస్మరణీయునిగా నిలిచిన గొప్ప వ్యక్తి బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ ని కొనియాడారు. బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ 133 వ జయంతి కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో నందు, గణపతి, యాదయ్య గౌడ్, ఆంజనేయులు, వెంకటేష్, విజయ్, రోజారెడ్డి, నరసింహ సాగర్, పి. రామకృష్ణ, దిలీప్, కచ్చావా దీపక్, కుమార్, సాయి, రోజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ కోఆర్డినేటర్ అనంద్ కుమార్-బొడ్డు సునీత

**హన్మకొండ జిల్లా /పరకాల టౌన్ /అక్షరం న్యూస్ :**హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలో లలిత కన్వెన్షన్ హాల్ లో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపుకొరకై వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన పరకాల నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు...ఈ సమావేశంలో లిరాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ కోఆర్డినేటర్ అనంద్ కుమార్ బొడ్డు సునీత పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అప్పుల ఊబిలో ముంచిన బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు కాకతప్పదని అన్నారు,తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాకారాన్ని నెరవేర్చిన సోనియమ్మ కు మనమంతా ఋణపడి ఉండాలని సూచించారు.నూతన ప్రభుత్వం లో ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలు చేసుకున్నామని త్వరలో మిగిలిన ఒక్క గ్యారెంటీని కూడా అమలు చేస్తామన్నారు.ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రాబోయే పార్లమెంటు ఎన్నికలలో వరంగల్ ఎంపిగా డాక్టర్ కడియం కావ్య గారిని భారీ మెజారిటీతో



గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,కడియం శ్రీహరి,యశస్విని రెడ్డి,కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి,వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య,రాష్ట్ర మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఎన్టిపిసి కోల్ మైనింగ్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పదవి కోసం నోటిఫికేషన్

**జ్యోతి నగర్ ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** ఎన్టీపీసీ రిక్రూట్‌మెంట్ 2024: మహారత్న ఎన్ టి పి సి లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మైనింగ్) ఎంగేజ్‌మెంట్ కోసం ఉద్యోగ దరఖాస్తులను ఆహ్వానించింది. అర్హత మరియు ఆసక్తి ఉన్న అభ్యర్థులు మే 3 లోపు పోస్ట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు మైనింగ్ ఇంజినీరింగ్‌లో కనీసం 60 శాతం మార్కులతో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం లేదా సంస్థ నుండి మరియు ఫస్ట్ క్లాస్ మైన్ మేనేజర్ యొక్క బొగ్గు సర్టిఫికేట్‌తో డిగ్రీని కలిగి ఉండాలి.

**పని అనుభవం..**

అభ్యర్థులు ఓపెన్ కాస్ట్/అండర్ గ్రౌండ్ బొగ్గు గనుల పని పరిజ్ఞానం మరియు 20 సంవత్సరాల కంటే ఎక్కువ సంబంధిత అనుభవం కలిగి ఉండాలి. అతను/ఆమె మైన్ డెవలప్‌మెంట్/ఆపరేషన్ %ఒ% బొగ్గు గని నిర్వహణ మరియు సంబంధిత విధానాలు/నిబంధనలు మరియు చట్టపరమైన అంశాలలో మైనింగ్ యొక్క సాంకేతిక, చట్టపరమైన మరియు భద్రతా అంశాలతో పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి. అతను/ఆమె తప్పనిసరిగా బొగ్గు గనుల అభివృద్ధి మరియు పెద్ద ఒప్పందాలను నిర్వహించడంలో అనుభవం కలిగి ఉండాలిఅభ్యర్థులక భ్యర్థులు తప్పనిసరిగా పోస్ట్‌లో కనీసం ఎనిమిదేళ్ల అనుభవం మరియు రూ. 1,20,000 - 2.80,000 లేదా అంతకంటే ఎక్కువ లేదా తత్సమాన స్కేల్ కలిగి ఉండాలి.

**ఎలా దరఖాస్తు చేయాలి..**

ఆసక్తి మరియు అర్హత గల అభ్యర్థులు NTPC అధికారిక వెబ్‌సైట్ యొక్క క్యారియర్ విభాగం ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు: www.careers.ntpc.co.in

## ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



**ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 14(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని ఉప్పల్ గ్రామాలలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పాలు కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో అనేక సంస్కరణలు నిర్వహించిన గొప్ప నేత అని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు ఆయన ఆశయాలని కొనసాగించాలని పలువురుకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పలు రాజకీయ నాయకులు మాజీ సర్పంచులు ఎంపిటిసిలు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయండి

**- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ**




**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేత్క ర్ ఆశయ సాధనకు కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ పిలుపు నిచ్చారు. అంబేత్కర్ జయంతి సందర్భంగా ఆదివారం నగరం లోని బురదరాఘవపురం ప్రాంతంలో గల విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టే బోధించు, సమీకరించు, పోరాడు అనే స్ఫూర్తితోనే లక్షలాది మందిని సమీకరిస్తూ 14 ఏళ్లపాటు తెలంగాణ పోరాటాన్ని కొనసాగించా మన్నారు. ప్రజా పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకు న్నామని పేర్కొన్నారు. విద్యతోనే వికాసం వస్తుంది... వికాసంతోనే ప్రగతి వస్తుంది...ప్రగతి తోనే సమానత్వం వస్తుంది అన్న ఆయన ఆలోచనతో 1022 గురుకులాలు కేసిఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసు కున్నామన్నారు. అదేవిధంగా ప్రపంచంలోనే అతిపెద్దదైన 125 అడుగుల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా సచివాలయానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం దళిత గిరిజన వర్గాల కోసం కేసిఆర్ ఏకార్యక్రమం ఏర్పాటు చేసినా... అవన్నీ కూడా అంబేద్కర్ ఆలోచన నుంచి వచ్చినవే నని తెలిపారు. అంబేత్కర్ స్ఫూర్తి తో ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపుచ్చారు. ఈ కార్యక్రమం లో జి. సంఘయ్య, టి.శ్రీను,ఎస్. సీతాలు,జీ. భరత్ ,టి. భద్రు,జీ. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## "విద్య" ఉపాధితో పాటు సమాజం పట్ల బాధ్యత నేర్పుతుంది

**- అల్ ఈధారతుల్ ఇస్లామీయ ఎడ్యుకేషనల్ సొసైటీ లో ఘనంగా వార్షిక దినోత్సవ వేడుకలు**

**- ఆకట్టుకున్న విద్యార్థులు చేసిన ఇంగ్లీషు, తెలుగు ,ఉర్దూ, అరబ్బీ ప్రసంగాలు**




**భద్రాద్రి జిల్లా /లక్ష్మీదేవిపల్లి/ ఏప్రిల్.14/ అక్షరం న్యూస్:** విద్య ఉపాధి తో పాటు సమాజం పట్ల బాధ్యత నేర్పుతుందని, ఖురాన్ ,హాదిస్ వెలుగులో సృష్టికర్త భోధనల ప్రకారం జీవితాన్ని నడుచుకున్నవారు ఇహ పర లోకాల్లో సాఫల్యం పొందుతారని విద్యార్థిని, విద్యార్థులు ప్రసంగించిన తీరు శ్రోతలను ఆకట్టుకుంది. ఆదివారం లక్ష్మీదేవి పల్లి లోని మదర్స అల్ ఈధారతుల్ ఇస్లామీయ ఎడ్యుకేషనల్ సొసైటీ లో ఘనంగా వార్షిక దినోత్సవ వేడుకలు కరస్పాండెంట్ జబిఉల్లా సనాబిలి అధ్యక్షతన జరిరిన వేడుకల్లో విద్యార్థిని, విద్యార్థులు చేసిన ఇంగ్లీషు, తెలుగు ,ఉర్దూ, అరబ్బీ ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా అల్ ఈధారతుల్ ఇస్లామీయ ఎడ్యుకేషనల్ సొసైటీ భాద్యులు మాట్లాడుతూ ఇక్కడ విద్యతో పాటు నిరుపేదలకు చేయూత అందించే కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా, విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం , సేవా భావం , సమ్మర్ క్యాంపు లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు .అనంతరం ప్రాంసంగాల్లో మంచి ప్రతిభకనబర్చిన విద్యార్థులకు మెమొంటో లు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యాతిధిగా జావిద్ సాటే, ఖలీల్ ఉర్ రెహ్మాన్, భాద్యులు ఎస్. కె.అబ్జల్ అలీ, అబ్దుల్ కలాం రియాజి ,ఉపాధ్యాయులు అబ్దుస్సలాం జామై,హాఫిజ్ అహేమద్ హుస్సేన్, యాకుబ్ నజిరి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జావీద్ పటేల్ విందు కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే కాంతారావు

**మద్నూర్ / ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుడు షేక్ జావీద్ పటేల్ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమం లో ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు తెలిపారు. ఆదివారం రోజున జావీద్ పటేల్ ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే కాంతారావు కు ఆయన కుటుంబ సభ్యులు శాలువా, పూలమాలతో సన్మానం చేసి విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. విందు కార్యక్రమం లో జావీద్ పటేల్ ఎమ్మెల్యే కు షురూకుంభ (రంజాన్ తీపి ) పదార్థం తినపించడం జరిగింది. ఎమ్మెల్యే కాంతారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉన్నారు.



# పర్సా జీవితం నేటి తరానికి మార్గదర్శకత్వం

**-జూన్ 2,3 తేదీలలో పర్సా శత జయంతి సందర్భంగా కొత్తగూడెం లో స్మారక సదస్సు...**

**- పర్స పోరాట స్ఫూర్తితో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బి.జె.పి ని గద్దె దింపాలి...**

**- సి.ఐ.టి.యు జాతీయ కోశాధికారి యం.సాయిబాబు,...**



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/ఏప్రిల్14/అక్షరం న్యూస్ :** స్థానిక సి.ఐ.టి.యు జిల్లా కార్యాలయం లో అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి అధ్యక్షతన పర్స శత జయంతి సదస్సు ఆదివారం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సి.ఐ.టి.యు జాతీయ కోశాధికారి యం.సాయిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్సా సత్యనారాయణ జీవితం తెరచిన పుస్తకం లాంటిదని, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం లో కీలక పాత్ర పోషించారని,ఆరు సంవత్సరాల పాటు జైల్ శిక్ష అనుభవించారని అన్నారు. సింగరేణి లో సాధారణ కార్మికుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి సి.ఐ.టి.యు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా 32 సంవత్సరాల పాటు కొనసాగారని అన్నారు. సింగరేణిలో కార్మిక సమస్యలపై యూనియన్ కార్యాకలాపాలు నిర్వహిస్తున్నారని సాకుతో యాజమాన్యం డిస్మిస్ చేస్తే ఎవరి పిలుపు లేకుండానే కార్మికులే స్వచ్ఛంగా తమంతట తామే మొత్తం మైన్స్ బంద్ పెట్టి మెరుపు సమ్మె చేస్తే,యాజమాన్యం 24 గంటలు తిరిగేలోగా విధుల్లోకి తీసుకున్నారని అన్నారు. కార్మికుల మనస్సులను గెలుచుకున్న గొప్ప నేత అని,సింగరేణి చరిత్ర లో ఇటువంటి ఘటన ఇప్పటి వరకు జరగలేదని అన్నారు. కార్మిక,ప్రజా ఉద్యమాలలో పని చేస్తున్న కార్యకర్తలతో అత్యంత ఆత్మీయంగా ఉండే వారని,కుటుంబాలతో మమేకమయ్యారని అన్నారు. అధ్యయనం చేయడం లో దిట్ట అని,రాజకీయ భూగోళ శాస్త్రం బోధించడం లో ఎవ్వరికీ తీసిపోని, ఏ అంశం పైన ఐనా అనర్గళంగా మాట్లాడే వారన్నారు. తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం లో అత్యంత ప్రమాదకర ఖైదీగా నిజాం ప్రభుత్వం గుర్తించి, కనిపిస్తే కాల్చివేత అనే ఉత్తర్వులు కూడా ఇచ్చారని అన్నారు. ఉద్యమం లో పత్రికల యొక్క ప్రాధాన్యతను తరచూ నొక్కి చెబుతూ ఉండే వారని అన్నారు. కొత్తగూడెం తో పర్స గారికి పేగుబంధం ఉన్నదని, రాష్ట్ర,అఖిల భారత బాధ్యతల్లోకి వెళ్ళినా కొత్తగూడెం ని ఎన్నడూ మరచిపోలేని అన్నారు. తీవ్ర అనారోగ్యానికి గురై 92 సంవత్సరాల వయస్సులో మరణించారని, మరణానికి మూడు నెలల ముందు వరకు యాక్టివ్ గా ఉన్నారని అన్నారు. పర్స చనిపోయింది ఏలూరు లో అయినప్పటికీ అంత్యక్రియలు కొత్తగూడెం లో జరపాలని వారి నిర్ణయం మేరకు కొత్తగూడెం లో అంత్యక్రియలు జరిగాయని అన్నారు. అటువంటి పర్స శత జయంతి కార్యక్రమాన్ని వైవిధ్యంగా నిర్వహించాలని, పర్స పోరాట స్ఫూర్తితో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేశాన్ని అన్ని రంగాల్లోనూ అంతర్జాతీయ స్థాయిలో భ్రష్టు పట్టించిన బిజెపి ని ఓడించడమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సన్నాహక సమావేశం లో సి.ఐ.టి.యు రాష్ట్ర కార్యదర్శి బీ.మధు మాట్లాడుతూ రెండు రోజుల సదస్సు జయప్రదానికి కృషి చేయాలని,పర్స సందేశాన్ని జిల్లాలో కార్మిక్లోకం లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు, సీనియర్ నాయకులు యం.యన్.రెడ్డి, యం.వి.అప్పారావు, నెల్లూరి నాగేశ్వర్ రావు, కె హె చ్ ప్రసాద్, కృష్ణ మూర్తి,ఉపెస్,నబీ,వెంకటేశ్వర్లు తదితరులు పర్స తో తమకున్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమం లో సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్, కోశాధికారి జిలకర పద్మ, ఉపాధ్యక్షులు దొడ్డ రవి కుమార్, యస్.ఏ నబీ,సహాయ కార్యదర్శులు డి.వీరన్న, కె.సత్య,జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్,ఉప్పుతల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**- డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి:**

**- ఎస్పీ రోహిత్ రాజు**



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/ఏప్రిల్14/అక్షరం న్యూస్:** డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత,దళిత హక్కులకు మార్గదర్శకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ డా.భీంరావ్ రాంజీ అంబేడ్కర్ , ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది,ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త అని, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. స్వాతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి మన దేశానికి దిశానిర్దేశం చేసిన మహానీయుడని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, సీఐలు వెంకటేశ్వర్లు,రమేష్, కరుణాకర్, ఆర్ఐలు రవి, నరసింహారావు, సుధాకర్,కృష్ణారావు, నాగేశ్వరరావు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# సమతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్

**- బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్...**

**- కేసముద్రం మండల కేంద్రంలో ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు...**



**మహబూబాబాద్/కేసముద్రం/ఏప్రిల్ 14/అక్షరం న్యూస్:** అంటరాని తనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైనా అవమానాలను ఆయుధంగా మలచుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మందుల కృష్ణమూర్తి అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు వల్లందాస్ రవి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏల్పుగొండ ఏలియా ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు,ప్రజా ప్రతినిధులు,ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి మహానీయునికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మందుల కృష్ణమూర్తి మాట్లాడుతూ..ఒక్క రోజే కాదని ప్రతి రోజు ఆ మహానీయుని తలచుకోవాలని,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి కావాల్సిన అన్ని హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని,అంబేద్కర్ ఒకే వర్గానికి చెందిన వారు కాదని,అందరి వవాడ,సామాజిక ఆర్థిక రంగాలకు ఎన్నో సేవలు అందించారని,ఆర్బిఐ ఏర్పాటుకు మూలకారకులు అంబేద్కర్ అని వివరించారు. అంబేద్కర్ జయంతి మనందరికి పెద్ద పండుగని,మహానీయుల సిద్దాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలని పేర్కొన్నారు. మనందరి అరాధ్యదైవం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని,మానవాళికి దిశానిర్దేశం చేసిన మహానీయుడని కొనియాడారు. మానవాళి జీవన మనుగడ ముందుకు సాగేందుకు ఆయన జీవితం ఆదర్శమని చెప్పారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆధునిక ప్రపంచానికి మార్గ నిర్దేశం చేశారని,బహుముఖ ప్రజ్ఞాశాలి అని,సామాజిక రుగ్మతలను అనుభవించి భావితరాల భవిష్యత్తుకు రుగ్మతలు అడ్డుకారాదని హక్కులు కల్పించారని వివరించారు. చదువే మార్పుకు మూలమని,ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలని చెప్పారు. చదువు మనిషికి మూడో నేత్రమని అంబేద్కర్ పిలుపు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి సభ్యులు గుగులోత్ దస్రు నాయక్,టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పందుల సంజీవ,గౌరవ అధ్యక్షులు పోలేపాక నాగరాజు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నజీర్ అహ్మద్,మాజీ సర్పంచ్ బట్టు శ్రీను,సమ్మి గౌడ్,సిపిఎం పార్టీ బొబ్బల యాకుబ్ రెడ్డి,కంచ వెంకన్న,గాంధీ వెంకట్ రెడ్డి,ఎంపీటీసీ సట్ల వెంకన్న,ఎంపీటీసీ కొమ్ము స్వాతి రాహుల్,అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షులు జలంపల్లి శ్రీను, ఎమ్మార్పీఎస్ నాయకులు కంటిపూడి అరుణ్,జల్లంపల్లి సుధాకర్,ప్రధాన కార్యదర్శి నాగెల్లి శీను,అధికార ప్రతినిధి సోమారపు శ్రీరాములు,కోశాధికారి మిట్టగడపల యాకయ్య,ఉపాధ్యక్షులు గద్దలయాగస్వామి,పాల్వాయి మల్లేష్,బెజ్జం ప్రేమ్ కుమార్,సీనియర్ నాయకులు మంద సాయి బాబా, అన్నెపాక వెంకన్న,దండు శీను,మంద ప్రవీణ్,వీరు నాయక్,హరినాయక్,మాజీ ఉపసర్పంచ్ ముత్యాల నాగమణి శివకుమార్,సోమారపు మదార్,ఇసంపల్లి మల్లయ్య,వల్లందాస్ శ్రీనాథ్,వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# మహానుభావుడు బాబాసాహెబ్ అంబేద్కర్



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 14:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన అందరి వాడని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు, ఆదివారంమండల కేంద్రంలో జరిగిన బిఆర్ అంబేద్కర్ 133 జయంతి వేడుకలను మండల బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాని కి పూలమాలవేసి నివాళులర్పించారు,అనంతరం జనగామఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎన్నో దేశాల రాజ్యాంగాలకు స్ఫూర్తి భారతదేశ రాజ్యాంగం అని, అంతా గొప్ప రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయమన్నారు. భారత రాజ్యాంగం ద్వారా నిరుపేదల జీవితాల్లో వెలుగులో నింపేందుకు అనునిత్యం తపించిన మహానుభావుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గంలో గత పదేళ్ల కాలంలో దళిత అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశామని, దళిత బంధు పథకం ద్వారా 1200 మందిని ఎంపిక చేశామని, ప్రభుత్వ మార్పుతో దళిత బంధు పథకం నిలిచిపోయిందని రానున్న అసెంబ్లీ సమావేశాల్లో దళిత బంధు పథకంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, రానున్న రోజుల్లో దళితుల అభ్యున్నతి కోసం నా వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ వి రాష్ట్ర కందుకూరి ప్రభాకర్ , ఏఎంసి వైస్ చైర్మన్ మూసిపట్ల విజయ్, శగ నాగరాజ్,నియోజవర్గ మహిళా కోఆర్డినేటర్ సునీత రాధాకృష్ణ, బొంగు ఐలయ్య, గైని శ్రీనివాస్, శివరాత్రి రాజు, అవినాష్ ,సాగ సురేష్ గూడ కిరణ్, కమలాకర్, కొత్తపెల్లి శ్రీధర్, యాకయ్య సురేష్ రఘురాం, రహీం నాగేష్,రియాజ్, రామారావు,జీకేర్ , కొమురయ్య, కృష్ణ, మోహన్, రావు, మహేందర్, కోళ్ల కిరణ్, చంద్రారెడ్డి, శ్రీనివాస్, బాలు, రాజు, నరేష్, దిలీప్, రవి. మధు, జోగు శ్రీకాంత్ మహేందర్. సతీష్. జంపయ్య, మధు, రవి. పార్టీ శ్రేణులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ ..







**- డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్**

**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్):** ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కామేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ...ఈ సందర్భంగా పండితాపురం, తదితర గ్రామాల్లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు దళితులు మైనారిటీలు బడుగు బలహీన వర్గాల జాతులు స్వేచ్ఛగా తమ హక్కులు అనుభవిస్తున్నారంటే అది కేవలం బాబా సాహెబ్ అంబేద్కర్ పెట్టిన భిక్ష మాత్రమేనని, 1891 ఏప్రిల్ 14న కడు బీదరికంలో, ఒక దళిత కుటుంబంలో జన్మించి న్యాయ కోవిదుడుగా, రాజనీతిజ్ఞుడుగా,ప్రపంచవ్యాప్తంగా ఎంతో గొప్ప పేరు ప్రఖ్యాతలు సంపాదించాడు, మన దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ఈ దేశానికి మొదటి న్యాయ శాఖ మంత్రిగా పనిచేసే అగ్రవర్ణాల దురహంకారాన్ని ప్రశ్నిస్తూ దేశంలో 70 శాతం మందికి పైగా పేదవారు హక్కులు లేక తిండి లేక అలమటిస్తున్నారని, వారికి రాజ్యాంగ హక్కుల ప్రసాదించాలని పార్లమెంట్ లో పోరాటం చేసిన ఘనత ఆయనకే దక్కింది. ఆనాడు అగ్రవర్ణాల రాజకీయ ప్రముఖులు తను ప్రవేశపెట్టిన బిల్లును తిరస్కరిస్తే నైతిక విలువలకు కట్టుబడి నవభారతం ఏర్పడాలని తన పదవికి రాజీనామా చేశారు. ఈనాడు పదవుల కోసం, అధికారం కోసం, డబ్బు కోసం ఎంతో నీచ స్థాయికి దిగజారుతున్న నేటి రాజకీయ నాయకులు దిగజారిపోతున్నారని, కానీ ఆనాడే మనందరి కోసం మన హక్కుల కోసం ఒక ఉద్యమకారుడుగా రాజీనామా చేసి ప్రజల్లోకి వెళ్లి రాజ్యాంగ హక్కుల గురించి ప్రచారం చేసి, ఆనాటి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి మళ్లీ పార్లమెంట్లో బిల్లును ప్రవేశపెట్టినట్లుగా చేసిన ఘనత ఆయనకే దక్కింది. అలాంటి వ్యక్తికి ఈ దేశంలో 90 శాతం ఉన్న బడుగు బలహీన వర్గాలు, దళితులు మైనారిటీలు అగ్రవర్ణ పేదలు జీవితాంతం రుణపడి ఉంటారని తెలిపారు. అంబేద్కర్ జీవిత చరిత్రను ముఖ్యంగా మనమంతా తెలుసుకుని మన పిల్లలకు భవిష్యత్ తరాలకు చెప్పాలని, మనందరకు ఒక స్ఫూర్తి అంబేద్కర్ మాత్రమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులుబానోత్ నరసింహ నాయక్,కొమినేపల్లి మత్స్య సొసైటీ చైర్మన్ మేకల మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులుచల్ల మల్లయ్య, మండల నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, అనురాధ, నాగేశ్వరరావు, అంబేద్కర్ యూత్ సభ్యులు చిరంజీవి, రవి, ఉపేందర్ వెంకన్న ఆనందరావు, మన్మధరావు,శీను,రాంబాబు దొడ్ల వేణు, శేఖర్,నాగ శంకర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాలితులు పాలకులు కావాలన్నదే అంబేద్కర్ ఆశయం..



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్):** జనాభాలో అత్యధిక శాతంగా పాలి తు లైన ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీలు పాలకులు కావాలన్నదే మన దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కార్యాలయంలో ఆదివారం బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి కార్యక్రమం లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోతు బద్రు నాయక్ అధ్యక్షతన జరిగింది. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి , చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ , ప్రభుత్వ వైద్యులు డాక్టర్ కె వి కృష్ణారావు , వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ మనవడు రామచంద్రయ్య , ముని మనవరాలు శ్వేత , అంబేద్కరిస్ట్ గుంతేటి వీరభద్రం , ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఎస్ కే. నజీమా మాట్లాడుతూ ప్రశ్నించకుంటే బానిసలుగా మిగిలిపోతామని , మనం పాలి తు లు గా కాకుండా పాలకులు గా మారాలన్నదే అంబేద్కర్ ఆశయం అన్నారు. కేవలం దళితుల ఆర్థిక సామాజిక రాజకీయ సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన బాబాసాహెబ్ విద్య ద్వారానే చైతన్యం చెందుతారని , ఆ విద్య మహిళలకు కూడా అవసరమేనని భావించి అందుకు అనుగుణంగా పాటుపడిన దార్శనికుడు ఆయన అన్నారు. మన హక్కుల సాధన కోసం రాజ్యాంగంలో ఎన్నో చట్టాలను తీసుకొచ్చిన అంబేద్కర్ మహనీయుడు ... చదువుకోండి , సంఘటితం కండి , పోరాడండి.. మీపై మీరు విశ్వాసం పెంపొందించుకోండి తద్వారా మనకు ఓటమి అంటూ ఉండదని చెప్పిన విషయాలను ప్రస్తావించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి ఆలోచనపరుడు ,తత్వవేత్త , రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా ఆయన గొప్ప మానవతా వాది అని కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విరోచితం పోరాటం సలిపిన చిట్యాల ఐలమ్మ మహిళలకు , వారి ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాత అని, ఆమె చూపిన పోరాట మార్గంలో , అంబేద్కర్ ద్వారా లభించిన హక్కుల పరిరక్షణకు నేటి సమకాలీన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. చిట్యాల ఐలమ్మ మనవడు రామచంద్రయ్య తో పాటు మనవడు మనవరాలు రాము శ్వేత లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మహాత్మ సావిత్రిబాయి పూలే వీరనారి మహిళా సంఘం అధ్యక్షురాలు ఉపేంద్రబాయి , ప్రధాన కార్యదర్శి ఝాన్సీ , రిటైర్డ్ సిఐ నాగయ్య , నాగేశ్వరరావు , హనుమంతరావు, శివ నాయక్ , విజయ్ కుమార్, పగిడిపల్లి నాగేశ్వరరావు , వెంకటరమణ లు ప్రసంగించగా కార్యక్రమంలో గూగులోతు రవీందర్ నాయక్ ,కృష్ణవేణి ,దీన కుమారి , నాగేంద్ర కుమార్ , శ్రీదేవి , చందు ,నాగమణి ,పద్మ ,సుజాత , వీరన్న నాయక్ ,బట్టు రాజేంద్ర ,గోపాలరావు ,శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు మానుకోవాలి

**- చిరు వ్యాపారులను రోడ్డున పడేశారు**
**- ఎమ్మెల్యే మక్కాన్సింగ్ పై చందర్ ఆరోపణ**



**జ్యోతి నగర్ ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ప్రజా పాలనకు బదులుగా పోలీస్ పాలన కోనసాగిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ అన్నారు, ఆదివారం ఎన్టిపిసి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని బి ఆర్ ఎస్ నాయకులు ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టి భయాందోళన గురి చేస్తున్నారని అన్నారు. పార్టీ మారుతావా లేదంటే కేసులు పెట్టాల అని బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బాగుంటుంది అనుకొని గెలిపిస్తే చిరు వ్యాపారులను రోడ్డున పడే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు ఎన్టీపీసీ ఏరియాలో మేడిపల్లి చౌరస్తా లో గల చిరు వ్యాపారులను తొలగించి రోడ్డున పడేసి వదిలారని అన్నారు, తొలగించిన చిరు వ్యాపారులకు ఎన్టిపిసి కూరగాయల మార్కెట్ వద్ద చూపించిన స్థలానికి ఎన్టిపిసి యాజమాన్యం అనుమతించడం లేదని అన్నారు. చిరు వ్యాపారులు రోడ్డుపైన పడితే తనకు బాధ వేస్తుందని అన్నారు. రాజీవ్ రహదారి విస్తరణ సందర్భంగా హెచ్ కె కు చెందిన కంపెనీ రోడ్డును ఆనుకొని ఉన్న చిరు వ్యాపారులను తొలగిస్తే అప్పటి కాంగ్రెస్ మున్సిపల్ చైర్మన్ బడికల రాజలింగం గొప్ప ఆలోచనతో సర్వీసు రోడ్డు వెంట వారికి ఉపాధి చూపించారని అన్నారు, ఇప్పుడు వారిని రోడ్డుపై వదలడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే వారికి ఉపాధి కోసం ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖలతో చర్చించి వారికి ఉపాధి చూపించాలని కోరారు.

**కొప్పుల గెలుపు కోసం ఉద్యమకారుల ఐక్య కృషి..**

....... పెద్దపల్లి పార్లమెంట్ టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న మాజీ మంత్రి ఉద్యమ నేత కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం తెలంగాణ ఉద్యమకారులు బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన వివిధ అనుబంధ శాఖల నాయకులు ఐక్యంగా కృషిచేసి గెలిపించాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ డిప్యూటీ మేయర్ అభిషేక రావులు కోరారు, ఆదివారం ఎన్ టి పి సి లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి రామగుండంలో బీజం వేసి ఉద్యమాన్ని తీవ్ర స్థాయికి తీసుకువెళ్లిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు బిఆర్ఎస్ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్కటి కూడా అమలు చేయడం లేదు ఆరోపించారు ఈసారి ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకుండా బి ఆర్ ఎస్ అభ్యర్థి గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ అభిషేక రావు తో పాటు కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్,మారుతి,సత్తార్ ఖాన్ శంకర్ గౌడ్ ఆర్.శంకర్ అచ్చ వేణు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జాతియ అథ్లెటిక్స్‌లో పతకాలు సాధించాలి..





**- జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్వర్యంలో పాల్వంచ , శ్రీనివాస కాలనీ లోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్స్ లో ఆదివారం నిర్వహించిన జిల్లా మిడిల్ మరియు లాంగ్ డిస్టన్స్ అథ్లెటిక్స్ ఎంపికలను జిల్లా యువజన మరియు క్రీడల అధికారి శ్రీ ఎం.పరంధామరెడ్డి ఒలింపిక్ జండా ను ఊపి పరుగుపందెం పోటీలను ప్రారంభించారు ,ఈ సందర్బముగా ఆయన మాట్లడుతూ ఎండను సైతం లెక్కచేయకుండా జిల్లా నలుమూలలనుండి 200 మంది యువ అథ్లెట్లు పాల్గునట ఏంతో ఆనందాన్ని కలిగించిందని ,ఇదీ ఉత్సహం తో రానున్న రాష్ట్ర ,జాతియ అథ్లెటిక్స్ చంపియన్షిప్ లో పతకాలు గెలుపొంది జిల్లా పేరును జాతీయ స్థాయి లో వినిపించాలని అథ్లెట్లు ను కొరారు .అనంతరము జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రములో రాష్ట్ర ఆదివాసీ నాయకుల ఆరేం ప్రశాంత్ విజేతలకు మెడల్స్ బహుకరించారు.



ఈ సందర్బంగా మాట్లడుతూ క్రీడల అభివృద్దికి తనవంతు సహకారం ఎపుడువుంటుందని తెలిపారు .ఈ కార్యక్రమము లో జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షలు డాక్టర్ యుగంధరెడ్డి మాట్లాడుతూ రానున్న సమ్మర్ కోచింగ్ కాంప్ కు పాల్వంచ ,కొత్తగుడెం లో సింథటిక్ టిన్నిస్ కోర్ట్ లు స్పోర్ట్స్ అథారిటీ సహకారం తో అందుబాటులోకి తీసుకు వచ్చామని ,ఈ అవకాశాన్ని జిల్లా లొని క్రిడాకారులుఉపయోగించుకొని ,జాతియ ,అంతర్జాతియ పోటిలలో ఫల్గునాలని ,త్వర లో మంచి కోచ్ లను కూడా నియమిస్తామని తెలిపారు .ఈ సందర్బముగా అంతర్జాతియ అథ్లెట్ అన్నం వెంకటేశ్వర్లు క్రిడాకారులు తో తన అనుభవాలను వివరించారు. ఈ ఎంపికలను జిల్లా అథ్లెటిక్ కోచ్ పి. నాగేందర్ అద్వర్యం లో కోచ్ లు జె .గిరిప్రసాద ,అక్బర్ ,ఎం.నరేశ్, దుర్గాప్రసాద్, నాగరాజు పర్యవక్షించారు .ఈ పోటిలనుండి 25 మంది అథ్లెట్లు ఎంపికచేసి ఈ నెల 28 వ తేదీ సూర్యాపేట లో జరగబోవు రాష్ట్ర అథ్లెటిక్స్ చంపియన్షిప్ పోటీలకు పంపుతామని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు .

## కులామతాలకు అతితంగా అంబెడ్కర్ జయంతి



**మద్నూర్ /ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో కులామతాలకు అతితంగా అన్ని వర్గాల వారు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాల సాహెబ్ అంబెడ్కర్ జయంతి కార్యక్రమం లో పాల్గొన్నారు. ఆదివారం రోజున మెనూర్ గ్రామ ఉన్నత పాఠశాల పక్కకు ఉన్నటువంటి అంబెడ్కర్ విగ్రహానికి గ్రామస్థులు కలిసి కట్టుగా డాక్టర్ అంబెడ్కర్ 133వ జయంతి సందర్బంగా పూలమాలలు వేసి అంబెడ్కర్ జయంతి నిర్వహించడం జరిగింది. అంబెడ్కర్ యువజన నాయకులు జయంతి సందర్బంగా అంబెడ్కర్ జయంతి సందర్బంగా నిర్వహించిన కార్యక్రమంలో గ్రామస్థులు యువకులు పాల్గొని జయంతి నిర్వహించడం జరిగింది. గ్రామ యువ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంషెడ్ వార్ అశోక్ పటేల్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అందరికి మంచి మార్గాన్ని చూపెట్టి ప్రజల యొక్క భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దిన అంబెడ్కర్ యొక్క ఆశయాలను అయన సూచించే మార్గపై నడవాలని కోరారు. గ్రామ గ్రామాన వాడ వాడకు యువత స్ఫూర్తిగా సామజిక సేవాలు, గ్రామ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని కోరారు. చదువును మొదటిగా ప్రాధాన్యత ఇచ్చి తమ యొక్క జీవితాలను ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో అశోక్ పటేల్ జంషెడ్ వార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దరస్వర్ సాయిలు, గంగారాం (మారేపల్లి ) , సురేష్ జూబ్రే, కోప్షన్ మెంబర్ నిజమోద్దీన్ , రైస్ ఖాన్, మీరాజ్, ఓమ్ పటేల్, పరమేష్ పటేల్, శివ పటేల్, అరుణ్ పటేల్, శ్రీనివాస్ గౌడ్, గోవింద్, గంగాధర్ , కార్బారీ మారొతి, అంబెడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నాగనాథ్ , ఉపాధ్యక్షుడు ప్రకాష్, శంకర్, శ్రవణ్, మాదారవ్, గౌతమ్, శేషరావు, సందీప్, సంజు అంకుష్, కిషన్, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి మృతి చెందిన యువతి



**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని కొలనూరు గ్రామానికి చెందిన కొంగర స్వప్న వయసు 29 సంవత్సరాలు కులం గొల్ల తాను అందంగా లేనని అను అనుమానంతో తనకు పెళ్లి కావడం లేదని జీవితంపై విరక్తి చెంది గుర్తు తెలియని పురుగుల మందు తాగిన విషయం కుటుంబ సభ్యులకు కరీంనగర్ హాస్పిటల్కు తరలించగా చికిత్స పొందుతూ మృతి మృత్యుంజంతగా విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై అశోక్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని.దర్యాప్తు చేపట్టారు ఎస్ఐ అశోక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొంగరి స్వప్న తండ్రి పేరు రాజయ్య వయసు 29 తను మానసికంగా కృంగిపోయి మనోవేదన గురై తన తల చిన్నదిగా ఉండే వివాహానికి ఎవరు ముందుకు రాకపోవడంతో జీవితం పై విరక్తి చేసింది 12.4.24 రోజున తన ఇంటిలో తెల్లవారుజామున రెండు గంటల పదిహేను నిమిషాలకు గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందామని కుటుంబ సభ్యులు ఇచ్చిన వివరాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని ఎస్సై అశోక్ రెడ్డి తెలిపారు..తను అందంగా లేదని తల చిన్నగా ఉన్నదని పెళ్లి ఇన్ సంబంధాలు కుదరడం లేదని తేదీ 12 4 2023 రోజున తెల్లవారుజామున రెండు గంటల 15 నిమిషాలకు తన ఇంటిలో ఏదో పురుగుల మందు తాగాగా కుటుంబ సభ్యులు కరీంనగర్లోని గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించగా అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ లోని అపోలో రిచ్ హాస్పిటల్ కి తరలించగా తేదీ 14 4 4 2024 ఉదయం ఒక గంట 50 నిమిషాలకు చనిపోయినది అని డాక్టర్లు ధృవీకరించరని మృతురాలు తండ్రి కొంగల రాజయ్య తండ్రి పేరు లింగయ్య వయసు 60 సంవత్సరాలు కులం గొల్ల కొలనూర్ గ్రామం అను అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అశోక్ రెడ్డి సార్ గారు తెలిపినారు.

## బాబాసాహెబ్ ఆశయాలను పాటించాలి: ఎమ్మెల్యే కాంతరావు



**మద్నూర్ /ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో డాక్టర్ బాల సాహెబ్ అంబెడ్కర్ 133వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆదివారం రోజున జయంతి సందర్బంగా ముఖ్యఅతిథిగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని అంబెడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కాంతారావు పూల మాల వేసి నివాళు లార్పించారు. సమావేశంలో పలువురు అంబెడ్కర్ జయంతి సందర్బంగా పలు అంశాలు సభ ద్వారా తెలియజేశారు. ఎమ్మెల్యే కాంతారావు మాట్లాడుతూ డాక్టర్ బాల సాహెబ్ అంబెడ్కర్ యొక్క ఆశయాలను, అయన సూచించినటువంటి మార్గాలను అనూసరించాలని కోరారు. ముఖ్యంగా యువకులు మంచిగా చదివి ఉన్నత స్థానాలలో స్థిరపడాలని కోరారు. అంబెడ్కర్ యొక్క జీవిత చరిత్ర అయన చేసినటువంటి త్యాగ ఫలాలను గుర్తించి అయన సిద్ధాంతాలను పాటించాలని కోరారు. రాజ్యాంగాన్ని రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని కోరారు. జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి కొరకు నియోజక వర్గం అన్ని వర్గాల ప్రజల కోసం స్థానికంగా ఉండి కాంగ్రెస్ పార్టీ ద్వారా సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాంతారావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దారస్వార్ సాయిలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్, హన్మంత్ పటేల్, మాజీ ఎంపీపీ ప్రజ్ఞ కుమార్, తుకారాం (షేకపూర్ ), డాక్టర్ విజయ్ బండివార్, దేవిదాస్ వాగ్మారె, మాజీ ఎంపీటీసి కర్రేవార్ రాములు, ఎంపీటీసి బాలాజీ పటేల్, కుషాల్, సుధీర్ చౌహన్, చౌలవార్ హన్మాండ్లు, మాజీ ఎంపీటీసి గడ్డం లక్ష్మణ్, సాయి పటేల్, రమేష్ వాట్నాల్వార్ జావీద్ పటేల్ , అంబెడ్కర్ సంఘం నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యా వాలంటీర్‌కి గౌరవ వేతనం అందజేత..



**ఖమ్మం/తల్లాడ బోనకల్ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్):** విద్యా వాలంటీర్ గా మూడు నెలలపాటు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన విద్యా వాలంటీర్ కి ఆదివారం కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ రెండు నెలల గౌరవ వేతనం అందజేశారు. ఈ వేతనాన్ని శ్రీ రక్షా హాస్పిటల్ యాజమాన్యం , ప్రముఖ వైద్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, బీపీ నాయక్ లు సంయుక్తంగా అందజేశారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనీ విద్యార్థులకు మూడు నెలలపాటు పాఠ్యాంశాలు బోధించిన త్రివేణికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పెద్దల కోరిక మేరకు విద్యా వాలంటీర్ గా సేవలందించిన ఆమెను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి తెల్లాకుల శ్రీనివాసరావు, బీ ఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులు తేల్లూరి రమేష్, ముత్తుస్వామి, అంతోటి రవి ప్రసాద్, ఉప్పర శ్రీను ,చల్లగొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్..

- తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కల్లూరులోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు..

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్):** కల్లూరు : బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కల్లూరు మండలం అంబేద్కర్ నగర్ లోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ దేశం గర్వించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. దేశవ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలు పేదల దరిచేరుతున్నాయంటే దానికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే ముఖ్య కారణామన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కల్లూరు పట్టణ కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి , మట్టా దయానంద్, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ బాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)** చింతకాని : క్యాన్సర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆదివారం మృతి చెందిన చింతకాని మాజీ ఎంపీపీ నారపోగు వెంకటేశ్వర్లు మృతదేహాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు.







## కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలల్లోనే రాష్ట్రాన్ని అదొగతిపాలు చేసింది

### -మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**మంచిర్యాల/అక్షరం న్యూస్:** బెల్లంపల్లి నియోజకవర్గ స్థాయి, వేమనపల్లి, కన్నెపెల్లి మండలాల భారత రాష్ట్ర సమితి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పాల్గొని రానున్న పార్లమెంటు ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. పార్లమెంట్ అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ జెండా ఎగరాలి. ప్రతి కార్యకర్త కు పార్టీ అండగా ఉంటుందని కొప్పుల ఈశ్వర్ కార్యకర్తలు మనోధైర్యాన్ని ఇచ్చారు. కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి చేయడం గురించే ఆలోచించింది, చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించడం లో విఫలం అయ్యాం,అందుకే కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మారుఈ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మి ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో తాగునీరు లేక చాలినంత కరెంటు లేక ఆత్మహత్యలతో ఆకలి చావుల తో లక్షల ఎకరాల బీడుభూములతో తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల వెనక్కి నెట్టింది ఈ కాంగ్రెస్ పార్టీ, కెసిఆర్ పాలనలో ఎవరు ఊహించని విధంగా దేశంలో ఎక్కడ కూడా ఇంత గొప్ప సంక్షేమ కార్యక్రమాలు అమలు అయ్యాయి, కెసిఆర్ ప్రభుత్వం రైతులు కేంద్రంగా పనిచేసిందని,రైతులనే అభివృద్ధి చేయడం ద్వారా వ్యవసాయ రంగాన్నిబ్రహ్మాండంగాప్రోత్సహించడం ద్వారావారికికావలసినటువంటి అన్ని ఏర్పాటు చేయడం ద్వారా వ్యవసాయ రంగం అభివృద్ధి జరిగితే అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది కెసిఆర్ ,దేశంలోనే సంక్షేమ పథకాలు కెసిఆర్ పాలనలో ఉన్నాయని,మారు మూల గ్రామాల్లో 1100 రెసిడెన్షియల్ స్కూల్లు తెచ్చింది కెసిఆర్ ప్రభుత్వం.ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేసినప్పటికీ కూడా మొన్న జరిగినటువంటి ఎన్నికలలో ఒక్కొక్క నియోజకవర్గంలో ఒక్కొక్క కారణంతో శాసన సభ్యులు ఓడిపోవడం వల్ల ప్రభుత్వాన్ని కోల్పోవడం బాధపడడం అయ్యో ఇంకొక 5 సంవత్సరాలు బీఆర్ఎస్ ఉంటే గ్రామాల రూపురేఖలు మారుతుందే,కాంగ్రెస్ పార్టీ చెప్పినటువంటి దొంగ హామీలు నమ్మి ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి మోసపోయారుప్రజలందరూ కూడా నాలుగు నెలలు పూర్తికాకముందే అర్థమయింది పెద్ద పెద్ద మాటలు చెప్పి, ఇప్పుడు తీసుకుంటే 2000, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, 4000 వస్తాయని నమ్మబలికి, ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, ఆటో డ్రైవర్లను మోసం చేస్తిరి, ఆడపడుచులకు 2500 ఇస్తానని మొత్తం మోసం చేస్తిరి, కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం కల్పిస్తామని మోసం చేస్తిరి కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలల్లో నే మొత్తం రాష్ట్రాన్ని అదొకటి పాలు చేశాడు, ఏం చేయాలో తోచని పరిస్థితి,తెలంగాణ రాకముందు ఏ పరిస్థితులు ఉండను మల్లా పరిస్థితిలను మన కళ్ళ చూపించింది కాంగ్రెస్ ప్రభుత్వం దయలేని ప్రభుత్వంఈ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజలే తరిమికొడతారు, కాంగ్రెస్ దొంగ బుద్ధి ప్రజలకు అర్థం అయిందని అన్నారు.

## చరిత్ర ఉన్నంతకాలం అంబేద్కర్ ఉంటారు..

- ఆయన ఆశయాలను ముందుకు తీసికెళ్లాలి..
- అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ పాలన..
- పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, తాతా మధు





**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్):** ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసికెళ్లాలని బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఖమ్మం లోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం నామ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ పాలన సాగించి, దేశంలో ఎక్కడా లేని విధంగా హైదరాబాద్ లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారని అన్నారు. అంతేకాకుండా సచివాలయానికి కూడా ఆయన పేరు పెట్టడం జరిగిందన్నారు. నూతన పార్లమెంట్ కు ఆయన పేరు పెట్టాలని పార్లమెంట్ సాక్షిగా కేంద్రాన్ని డిమాండ్ చేసిన సంగతిని గుర్తు చేశారు.సమానత్వం కోసం, విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, ఆయన రూపొందించిన ఆర్టికల్ 3 వల్లనే తెలంగాణా రాష్ట్రం వచ్చిందన్నారు .ఆ మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకెళదామని పేర్కొన్నారు.భారత్ చరిత్ర ఉన్ననాళ్లు అంబేద్కర్ చరిత్రలో నిలిచిపోతారని నామ అన్నారు. ఆ మహనీయుడు రాసిన రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుర్తు చేశారు. ఎంపి వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ అంబేద్కర్ బాటలో కేసీఆర్ నడిచారని అన్నారు.ఆయన స్ఫూర్తితో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించి, ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు ,మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మేయర్ పునుకొల్లు నీరజ, పార్టీ నాయకులు తాళ్లూరి జీవన్, పగడాల నాగరాజు, దిండిగాల రాజేందర్, బొమ్మెర రామ్మూర్తి, సుబ్బారావు, ఉప్పల వెంకట రమణ, చిత్తారు సింహాద్రి యాదవ్, శీలంశెట్టి వీరభద్రం,ముస్లిం మైనారిటీ నాయకులు తాజుద్దీన్, పార్టీ నాయకులు చెరుకుమల్లి రవి,వాకదాని కోటేశ్వరరావు, బెల్లం వేణు,మేకల సుగుణారావు, పలువురు కార్పొరేటర్లు జ్యోతిరెడ్డి, తదితరులతో పాటు నామ సేవా సమితి నుంచి రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఎమ్మెల్యే విజయ్ నివాళి



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్ 14 అక్షరం న్యూస్:** మండల కేంద్రంలో 133వ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం రోజున అంబేద్కర్ చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలభిషేకం చేసి గజమాలలు వేసి, జెండాను ఆవిష్కరించిన అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ సంఘం నాయకులు, అభిమానులు మరియు తదితరులు ఉన్నారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించడం మన ప్రథమ కర్తవ్యం



**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 14 (అక్షరంన్యూస్)** బోనకల్: స్థానిక మండల కేంద్రంలో భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా బీపీ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కష్టపడి నిర్మించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం అంబేద్కర్ మన మీద ఉంచిన మొదటి బాధ్యత అని, ప్రభుత్వాలు మారిన ఏ ఆశయ సాధనలతో రాజ్యాంగాన్ని నిర్మించారో ఆ రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయ పౌరుడు మీద ఉందని, వీటి కోసం తరచూ ప్రశ్నిస్తూ అంబేద్కర్ ప్రసాదించిన హక్కులను కాపాడుకుంటూ అణగారిన వర్గాలు, వెనుకబడిన ఉప కులాలు అభ్యున్నతికే తరచూ పోరాడాలని, అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని అన్ని రంగాల్లో సమానత్వం సాధించాలని, యువకులు, విద్యార్థులు అంబేద్కర్ జీవితాన్ని ప్రేరణగా తీసుకొని విద్యలో మరింత రాణించి రాజ్యాధికారం వైపు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుగులోత్ రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, సిపిఎం పార్టీ కార్యదర్శి తెల్లాకుల శ్రీనివాస్, సిపిఐ నాయకులు ఆనందరావు, మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, ఎమ్మార్పీఎస్ నాయకులు తాటికొండ, మాజీ వార్డు సభ్యులు ఉప్పర శ్రీను, రమేష్, పవన్,శ్రీనివాస్,అంబేద్కర్ యూత్ సభ్యులు రవి ప్రసాద్, మంద అశోక్, ముత్తుస్వామి, అచ్యుత్ పవన్, రమేష్ నాయక్, సూర్య, బాణోత్ త్రివేణి తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసి పెద్ద మనసు చాటుకున్న కాంగ్రెస్ శ్రేణులు..



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్ 14 అక్షరం న్యూస్:** మండల కేంద్రానికి చెందిన మెట్టు రాములు ఇటీవల అనారోగ్య సమస్యతో మృతి చెందాడు.వారి కుటుంబానికి మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ మరియు నాయకులు మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ గాజనవెన సదయ్య సోన్నాయిటెంకం శివరామకృష్ణ, సునీల్ రావు ఎండి మునిర్ ఆదివారం రోజున వారి కుటుంబం పేదరికం కావడంతో కాంగ్రెస్ శ్రేణులు కుటుంబాన్ని పరామర్శించి రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబానికి తాము ఎల్లవేళలా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మొండయ్య,ఎనగంటి రవి,మద్దుల శ్రీనివాస్ మెట్టు శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## మహనీయునికి మాజీ మంత్రి కొప్పుల ఘన నివాళులు



**గోదావరిఖని/అక్షరం న్యూస్:** డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రామగుండం నియోజకవర్గం గోదావరిఖని పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లోని పెద్దపల్లి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటిచందర్,ప్రజాప్రతినిధులు,బి.ఆర్.ఎస్.నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ఓదెల తహశీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఓదెల /పెద్దపల్లి ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్):** ఓదెల రెవిన్యూ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా తాసిల్దార్ బి యాకన్న మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి భారత రాజ్యాంగ నిర్మాత డా.భీమ్‌రావ్ అంబేద్కర్ జయంతిని ఏటా ఏప్రిల్ 14న నిర్వహించుకుంటున్నాం. బాబాసాహెబ్ అని ముద్దుగా పిలువబడే డా.బీఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లో జన్మించారు. రాంజీ మలోజీ సాక్పాల్, భీమాబాయ్‌లకు ఆయన 13వ సంతానం. రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు కావాల్సిన అవసరాలను, హక్కులను తెలిపిన గొప్ప మహా నాయకుడిగా, ఎంతో మందికి ఆదర్శప్రాయుడిగా అంబేద్కర్ నిలిచారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ యాకన్న గారు నాయబ్ తహసీల్దార్ అనిల్ కుమార్ గారు గిర్దావర్ నర్సింగం గారు రెవిన్యూ ఎంప్లాయిస్ రాంమూర్తి, వెంకటేష్, హైదర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి పాఠశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 14 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణంలోని మానసిక స్ఫూర్తి వికలాంగుల పాఠశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను కుక్క శ్రావణ్ మరియు 26వ వార్డ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలన్నారు అంబేద్కర్ ఆశయాల్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని వారు అన్నారు భారత స్వాతంత్ర్య పోరులో అంబేద్కర్ కృషి ఎంతో ఉందని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలితంగా రిజర్వేషన్ ఫలాలు అందరికీ దక్కాయని వారు కొనియాడారు నేటి తరం యువత అంబేద్కర్ లాంటి మహనీయున్ని ఆదర్శంగా తీసుకోవాలని వారు సూచించారు సందర్భంగా స్ఫూర్తి మానసిక వికలాంగుల కార్యాలయంలో అరటి పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో 26వ వార్డు యూత్ సభ్యులు రఘు విజయ్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609